


# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక




సంపుటి: 5 సంచిక: 21, పేజీలు - 08

బుధవారం, జూన్ 25, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

## చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం

**- ప్రధాని షెహబాజ్ షరీఫ్**



ఇస్లామాబాద్ (ప్రశ్న న్యూస్) పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం వచ్చిందంటే, అందుకు చైనా అందించిన ఆర్థిక, ద్రవ్యపరమైన సహాయమే ప్రధాన కారణమని పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ అన్నారు. చైనా-పాకిస్థాన్ ఆర్థిక కారిడార్ (సీపెక్) కింద చేపట్టిన వివిధ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి

2లో..

## త్రివిధ దళాధిపతికి కీలక అధికారాలు

**- ఉత్తర్వులు జారీ చేసిన రాజ్ నాథ్ సింగ్**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశ రక్షణ వ్యవస్థలో కీలకమైన సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. త్రివిధ దళాల (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్) మధ్య మరింత సమన్వయం, సమైక్యత సాధించే దిశగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక ముఖ్యమైన నిర్ణయం

2లో..

## గాజాలో ఆగని మారణహోమం

**- ఇజ్రాయెల్ దాడులతో 56,000 దాటిన మృతుల సంఖ్య**



పాలస్తీనా (ప్రశ్న న్యూస్) గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దాడులు కొనసాగుతుండటంతో మృతుల సంఖ్య పెరుగుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ ఘర్షణల్లో మరణించిన వారి సంఖ్య 56,000 మార్కును దాటింది. గాజాలోని పాలస్తీనా ఆరోగ్య మంత్రిత్వ శాఖ మంగళవారం ఈ వివరాలను వెల్లడించింది. 2023 అక్టోబర్‌లో ఘర్షణలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు గాజాలో మొత్తం 56,077 మంది ప్రాణాలు కోల్పోయారని ఆరోగ్య మంత్రిత్వ

2లో..

# బనకచర్లపై అసెంబ్లీలో చర్చిద్దాం డేట్ చెప్పండి

**- కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి సవాల్**

- ఆ ముగ్గురు కోటీశ్వరులు ఎలా అయ్యారని ప్రశ్న
- రైతులకే తమ ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యమన్న సీఎం రేవంత్
- గత కేసీఆర్ ప్రభుత్వంపై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ధ్యేయమని ప్రకటన
- పదేళ్ల బీఆర్ఎస్, 18 నెలల కాంగ్రెస్ పాలనపై చర్చకు సిద్ధమన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి బనకచర్ల ప్రాజెక్టుపై సలహా ఇచ్చి తెలంగాణ గొంతు కోశారని కేసీఆర్‌పై తెలంగాణ సీఎం మరోసారి విరుచుకుపడ్డారు. రైతు భరోసా విజయోత్సవ సభలో మాట్లాడిన ముఖ్యమంత్రి ప్రజాప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత రైతులేనని ఆ తరువాత ఆడబిడ్డలు, ఉద్యమకారులు, విద్యార్థులని తెలిపారు. రాష్ట్రంలో 70 లక్షల మంది రైతులు పండుగ చేసుకుంటున్నారని అభిప్రాయపడ్డారు. ప్రజల ఆశీర్వాదంతో తెలంగాణ రైతాంగం అండతో చిన్న వయసులో తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశం దక్కిందని అన్నారు. తెలంగాణకు అన్యాయం చేసిన వాళ్లంతా ఇప్పుడు గోదావరి నీళ్లను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ చరిత్ర, పోరాటాలు, త్యాగాలు భూమి చుట్టూనే సాగాయన్నారు ముఖ్యమంత్రి. ఉన్న ఊరిని, సొంత భూమిని తల్లిదండ్రులతో సమానంగా చూసుకుంటామన్నారు. నాడు కెసీఆర్ రైతు బంధు ఎగ్గొడితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే రూ.7625 కోట్ల నిధులను విడుదల చేశామని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం అప్పుల్లో కూరుకుపోయిన రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసి ఆత్మగౌరవాన్ని నిలబెట్టామన్నారు. 25 లక్షల 35 వేల 964 మంది రైతులకు రూ. 20 వేల 617 కోట్లు వారి ఖాతాల్లో వేసి రుణవిముక్తులను చేశామని లెక్కలు వివరించారు.

ఆగస్టు 15, 2024న రైతులను రుణ విముక్తులను చేశామని రేవంత్ రెడ్డి చెప్పారు. ఆనాడు వరి వేసుకుంటే ఉరి వేసుకున్నట్టే అని కేసీఆర్ చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రభుత్వం వ్యాపారం చేయదు, వడ్లు కొనం అని మాట్లాడారని ఎద్దేవా చేశారు. కానీ ప్రజా ప్రభుత్వంలో వరి పండించండి, చివరి గింజ వరకు కొనడమే కాదు,

2లో..

## రాహుల్ గాంధీ రహస్య విదేశీ యాత్ర

**- బీజేపీ, కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) కాంగ్రెస్ అగ్రనేత, రాయ్‌బరేలీ ఎంపీ రాహుల్ గాంధీ విదేశీ పర్యటన మరోసారి రాజకీయ దుమారానికి దారితీసింది. ఆయన ప్రస్తుతం లండన్‌లో ఉన్నారని, తన మేనకోడలి గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు వెళ్లారని కాంగ్రెస్ పార్టీ మంగళవారం వెల్లడించింది. అయితే, రాహుల్ గాంధీ తరచూ విదేశాలకు వెళ్లడంపై, ఆ వివరాలు గోప్యంగా ఉంచడంపై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పించింది. ఈ పరిణామంతో ఇరు పార్టీల మధ్య మాటల యుద్ధం తారస్థాయికి చేరింది. బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ, రాహుల్ గాంధీ విదేశీ పర్యటనల తీరును తప్పుబడుతూ ఎక్స్ వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. "రాహుల్ గాంధీ గత

2లో..

## ఫోన్ ట్యాపింగ్ ఎవరి ఆదేశాలతో చేశారు.?

**- ఈటల రాజేందర్ నిలదీత**

- ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ ముందు ఈటల వాంగ్మూలం
- ప్రభాకర్ రావు ఎవరి ఆదేశాలతో ట్యాపింగ్ చేశారో చెప్పాలన్న ఈటల
- హుజూరాబాద్, గజ్వేల్, మునుగోడు ఎన్నికల్లో తన ఫోన్ ట్యాప్ చేశారని ఆరోపణ
- ప్రభాకర్ రావు నియామకం నిబంధనలకు విరుద్ధమని వ్యాఖ్య
- కాళేశ్వరం, ట్యాపింగ్ నివేదికలు బయటపెట్టాలని ప్రభుత్వానికి డిమాండ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాజ్యాంగం కల్పించిన వ్యక్తి స్వేచ్ఛను హరించే అధికారం ఎవరికీ లేదు. కేవలం సంఘవిద్రోహ శక్తులు, దేశ ద్రోహులు, టెర్రిరస్టుల మీద పెట్టాల్సిన నిఘాను ప్రతిపక్ష నాయకుల మీద, నాయకుల కుటుంబ సభ్యులు మీద , వారి పిఎస్ లు, పీఎల , పీఆర్ ఓలు ,చివరకు వారి గన్ మెన్ ల మీద పెట్టారాని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ చేయడమే కాకుండా, తాను ఏ క్షణంలో ఎక్కడ ఉన్నాను, ఏం చేస్తున్నాను , ఎవరితో మాట్లడుతున్నాను

2లో..

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు నోటీసులు

**- వైసీపీ ఆఫీసులో నోటీసులు అందించిన పోలీసులు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ కు కూటమి ప్రభుత్వం ఇవాళ షాక్ ఇచ్చింది. తాజాగా నమోదైన ఓ కేసులో ఆయనకు నోటీసులు ఇవ్వడంతో పాటు ఆయన వాడుతున్న కారును కూడా సీజ్ చేసింది. దీంతో ఈ వ్యవహారం కలకలం రేపుతోంది. స్వయంగా తాడేపల్లిలోని జగన్ ఇంటికి వెళ్లిన పోలీసులు వైసీపీ నేత లేళ్ల అప్పిరెడ్డికి జగన్ తరఫున నోటీసులు ఇచ్చారు. దీంతో జగన్ విచారణకు హాజరు కావాల్సి ఉంది. తాజాగా

2లో..

## అమరావతికి మరో 44వేల ఎకరాల భూసమీకరణ

- ఏపీ కేబినెట్ సంచలన నిర్ణయం - అమరావతిలో మరోసారి భూసమీకరణకు కేబినెట్ నిర్ణయం
- గతంలో పునాదులు పడ్డ భవనాల నిర్మాణం పూర్తికి తొలి ప్రాధాన్యం - మరో 9 అన్న క్యాంటీన్ల ఏర్పాటుకు, 4687 మినీ అంగన్వాడీల అప్‌గ్రేడ్‌కు ఆమోదం
- కాగ్నిజెంట్ సంస్థ ఏర్పాటుకు విశాఖలో భూమి, రూ.1582 కోట్ల పెట్టుబడులకు ఓకే - టెన్నిస్ క్రీడాకారుడు సాకేత్ సాయికి డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం
- పొగాకు కొనుగోలుకు రూ.273 కోట్లు, వచ్చే ఏడాది క్రాప్ హాలిడే



అమరావతి (ప్రశ్న న్యూస్) అమరావతి రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం అయింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని కేబినెట్ లో నిర్ణయించారు. స్వర్ణాంధ్ర పీ4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అలాగే టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్-1 ఉద్యోగం

2లో..

## హైదరాబాద్‌లో ఆకాశన్నంటున్న భూమి రేట్లు

**- వేలంలో రూ.2.22 లక్షలు పలికిన గజం ధర**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** దేశంలో అత్యంత డిమాండ్ ఉన్న నగరాలలో హైదరాబాద్ ఒకటి. కోకాపేట పేరు చెబితే ఏకరం వంద కోట్లు ధర పలుకుతుందని రికార్డు ఉంది. దక్షిణాదిన బెంగళూరు, చెన్నై నగరాలకు రియల్ ఎస్టేట్లో హైదరాబాద్ పోటీ ఇస్తోంది. ఈ క్రమంలో గజం భూమి ధర ఏకంగా రూ.2.22 లక్షలు పలికి రికార్డు సృష్టించింది. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం గచ్చిబౌలిలోని ఓ కమర్షియల్ స్థలం

2లో..

## హైదరాబాద్‌లో హైడ్రా చెరువుల పరిరక్షణ

- హైదరాబాద్‌లో గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు హైడ్రా చర్యలు
- మొదటి దశలో ఆరు చెరువుల అభివృద్ధి పనులు
- చెరువులు, నాలాల కబ్జాలపై ప్రజలు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి

2లో..



## చెప్పిన పని చేయరా.?

**- మంత్రులపై రేవంత్ రెడ్డి సీరియస్**

- రాబోయే రోజుల్లో అనేక సవాళ్లున్నాయన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్, జమిలి ఎన్నికల వంటివి రానున్నాయని ప్రస్తావన
- త్వరలో మార్కెట్, దేవాలయ కమిటీల్లో నామినేటెడ్ పోస్టుల భర్తీకి చర్యలు
- జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు పార్టీని సిద్ధం చేయాలని సూచన
- కష్టపడి పనిచేస్తేనే పార్టీలో పదవులు వస్తాయని స్పష్టం




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసం పార్టీని సిద్ధం చేయాలని పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గాంధీ భవన్ లో జరిగిన సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. పార్టీ, ప్రభుత్వం జోడెద్దుల్లా పని చేయాలలని 18 నెలల ప్రభుత్వ పాలన గోల్డెన్ పీరియడ్ గా జరిగిందన్నారు. బూత్, గ్రామ, మండల స్థాయిలో పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలని.. అప్పుడే బూత్ స్థాయిలో పార్టీ బలంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లగలుగుతామన్నారు. పార్టీ నిర్మాణంపై పీసీసీ

2లో..

## మళ్లీ తెలంగాణకు ఐఏఎస్ కాట అమ్రపాలి

**- డీవోపీటీ నుంచి ఉత్తర్వులు**

- తిరిగి తెలంగాణ రాష్ట్రానికే కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు
- నాలుగు నెలల క్రితం డీఓపీటీ ఉత్తర్వులతో ఏపీకి బదిలీ
- తనను తెలంగాణకే కేటాయించాలని క్యాట్‌లో పిటిషన్
- ఆమ్రపాలి విజ్ఞప్తికి అనుకూలంగా క్యాట్ తీర్పు

2లో..



## అది ఫేక్ వీడియో అంటారా.?

**- జగన్‌పై షర్మిల ఫైర్**

- నెల్లూరు జిల్లాలో పర్యటించిన ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల
- జగన్ పర్యటనలో సింగయ్య మృతి బాధ్యత జగన్‌దేనని ఆరోపణ
- జగన్‌కు నిబంధనలు వర్తించవా అంటూ ప్రశ్నల వర్షం



అమరావతి (ప్రశ్న న్యూస్) ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మంగళవారం నెల్లూరు జిల్లాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె తన సోదరుడు, వైసీపీ అధ్యక్షుడు జగన్ లక్ష్యంగా తీవ్రస్థాయిలో

2లో..

## చైనా సాయంతోనే పాక్ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం

బీజింగ్‌తో కలిసి పనిచేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. చైనా రాయబారి జియాంగ్ జైడాంగ్‌తో జరిగిన సమావేశంలో షెహబాజ్ షరీఫ్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు అధికారిక ప్రకటన వెలువడింది. పాకిస్థాన్, చైనా మధ్య ఉన్న చారిత్రక, బలమైన, అన్ని కాలాల్లోనూ కొనసాగే వ్యూహాత్మక సహకార భాగస్వామ్యాన్ని గుర్తు చేస్తూ, ప్రస్తుతం కొనసాగుతున్న సీపెక్ ప్రాజెక్టుల విజయవంతమైన అమలు కోసం చైనాతో కలిసి పనిచేయడానికి పాకిస్థాన్ పూర్తిగా నిబద్ధతతో ఉందని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పెషావర్, కరాచీల మధ్య రైలు మార్గాన్ని ఆధునీకరించే ఎంఎల్-1 (మెయిన్ లైన్-1) రైల్వే ప్రాజెక్ట్, కారకోరం హైవే పునర్నిర్మాణం, గ్వాదర్ పోర్ట్ కార్యాచరణ, అలాగే వ్యవసాయం, పారిశ్రామిక, ఐటీ రంగాల్లో సహకారం వంటి కీలక ప్రాజెక్టులను ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు.
"పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థను స్థిరీకరించడానికి, దేశ స్థూల ఆర్థిక దృక్పథాన్ని మెరుగుపరచడానికి చైనా నిరంతరం అందిస్తున్న ఆర్థిక సహాయానికి పాకిస్థాన్ తరపున ప్రధాని షరీఫ్ కృతజ్ఞతలు తెలిపారు" అని అధికారిక ప్రకటన పేర్కొంది. ఇది తమ ప్రభుత్వ సామాజిక-ఆర్థిక అభివృద్ధి అజెండాకు చాలా కీలకమని ఆయన అన్నారు. 60 బిలియన్ డాలర్లకు పైగా విలువైన సీపెక్ ప్రాజెక్టు గ్వాదర్ పోర్టును చైనాలోని జిన్‌జియాంగ్ ప్రావిన్స్‌తో కలుపుతుంది. బీజింగ్ చేపట్టిన ప్రపంచ మౌలిక సదుపాయాలు, పెట్టుబడి కార్యక్రమమైన బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్ (బీఆర్ఐ)లో సీపెక్ అతిపెద్ద భాగస్వామ్యంగా పరిగణించబడుతోంది. 2013లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు విలువ కాలక్రమేణా 62 బిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. అయితే, ఈ కారిడార్ పాక్ ఆక్రమిత కశ్మీర్ గుండా వెళుతుండటంతో భారత్ దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. షరీఫ్, జియాంగ్‌ల మధ్య జరిగిన ఈ సమావేశంలో ప్రాంతీయ భద్రతా పరిస్థితులు, ముఖ్యంగా ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఇటీవలి ఉద్రిక్తతలు కూడా చర్చకు వచ్చినట్లు సమాచారం. సంక్షోభానికి చర్చలు, దౌత్యం ద్వారా శాంతియుత పరిష్కారం కోసం ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితో సహా ప్రతి దౌత్య వేదికపై పాకిస్థాన్ పోషిస్తున్న చురుకైన, సానుకూల పాత్రను చైనా రాయబారి ప్రశంసించినట్లు ప్రకటన వెల్లడించింది.

## త్రివిధ దళాధిపతికి కీలక అధికారాలు

తీసుకున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్‌కు మూడు సేవలకూ కలిపి ఉమ్మడి ఆదేశాలు, సూచనలు జారీ చేసే అధికారాన్ని అప్పగించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంతకుముందు, రెండు లేదా అంతకంటే ఎక్కువ సేవలకు సంబంధించిన సూచనలు లేదా ఆదేశాలను ప్రతి సర్వీసు విభాగం విడివిడిగా జారీ చేసే పద్ధతి ఉండేది. తాజా నిర్ణయంతో ఈ పాత విధానానికి తెరపడినట్లయింది. సాయుధ దళాలలో ఆధునికీకరణ, పరివర్తన తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ఉమ్మడి సూచనలు, ఉమ్మడి ఆదేశాల ఆమోదం, ప్రకటన, నంబరింగ్" అనే అంశంపై మొట్టమొదటి ఉమ్మడి ఉత్తర్వును మంగళవారం విడుదల చేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కొత్త విధానం ద్వారా కార్యకలాపాల సరళీకరణ, అనవసరమైన అంశాల తొలగింపు, సేవల మధ్య సహకారం పెంపొందించడం వంటివి సాధ్యమవుతాయని ఆ ఉత్తర్వు స్పష్టం చేసింది. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌కు ఈ అధికారాలను కట్టబెట్టడం సాయుధ దళాల ఆధునికీకరణ, పరివర్తన దిశగా ఒక పెద్ద ముందడుగు అని రక్షణ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. "రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్ కార్యదర్శికి మూడు సర్వీసుల కోసం ఉమ్మడి సూచనలు మరియు ఉమ్మడి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇచ్చారు. ఇది సాయుధ దళాల ఆధునికీకరణ, పరివర్తన దిశగా ఒక కీలకమైన పరిణామం" అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ చొరవ మూడు సేవలలో పారదర్శకత, సమన్వయం, పరిపాలనా సామర్థ్యం మెరుగుపడటానికి పునాది వేస్తుందని రక్షణ శాఖ పేర్కొంది. "ఇది దేశానికి సేవ చేయడంలో సాయుధ దళాల లక్ష్య సాధనలో ఏకత్వాన్ని బలోపేతం చేస్తూ, సమైక్యత, ఏకీకరణ యొక్క నూతన శకానికి నాంది పలుకుతుంది" అని వివరించింది. ఆర్మీ, నేవీ, వైమానిక దళాల మధ్య మరింత సమన్వయం, సమష్టి కార్యాచరణ కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన థియేటరైజేషన్ నమూనాను అమలు చేయడంలో భాగంగానే ఈ తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. థియేటరైజేషన్ నమూనా కింద, ఆర్మీ, వైమానిక దళం, నౌకాదళం యొక్క సామర్థ్యాలను ఏకీకృతం చేసి, యుద్ధాలు మరియు కార్యకలాపాల కోసం వారి వనరులను ఉత్తమంగా ఉపయోగించుకోవాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రణాళిక ప్రకారం, ప్రతి థియేటర్ కమాండ్‌లో ఆర్మీ, నేవీ, వైమానిక దళానికి చెందిన విభాగాలు ఉంటాయి. అవన్నీ ఒక నిర్దిష్ట భౌగోళిక భూభాగంలోని భద్రతా సవాళ్లను పర్యవేక్షిస్తూ ఒకే సంస్థగా పనిచేస్తాయి. ప్రస్తుతం, ఆర్మీ, నేవీ, వైమానిక దళాలకు వేర్వేరు కమాండ్‌లు ఉన్న సంగతి తెలిసిందే.

## గాజాలో ఆగని మారణహోమం

శాఖ తెలిపింది. అంతేకాకుండా, ఈ దాడుల్లో 1,31,848 మంది పాలస్తీనియన్లు గాయపడ్డారని పేర్కొంది. పరిస్థితి తీవ్రతకు అద్దం పట్టేలా, ఇటీవలి కాలంలో మరణాల సంఖ్య గణనీయంగా పెరిగింది. కేవలం ఈ ఏడాది మార్చి 18 నుంచి ఇప్పటివరకు జరిగిన దాడుల్లోనే 5,759 మంది పాలస్తీనియన్లు మరణించారని, మరో 19,807 మంది గాయపడ్డారని మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది. ముట్టడిలో ఉన్న గాజా స్ట్రిప్‌పై ఇజ్రాయెల్ దాడులు నిరంతరాయంగా కొనసాగుతుండటంతో, ప్రాణనష్టం భారీగా ఉంటోంది.

## సింగయ్య మృతి కేసులో జగన్‌కు నోటీసులు

వైఎస్ జగన్ పల్నాడు పర్యటనకు వెళ్లారు. సత్తెనపల్లికి వెళ్తుండగా గుంటూరుకు సమీపంలో జగన్ కారు కింద పడి వైసీపీ కార్యకర్త సింగయ్య చనిపోయాడు. ఆ విషయం తెలియని పోలీసులు జగన్ కాన్వాయ్ లో మరో కారు ఢీకొని చనిపోయాడని తొలుత ప్రకటించారు. ఆ తర్వాత లభించిన వీడియోల ఆధారంగా సింగయ్య జగన్ కారు కింద పడి చనిపోయాడని గుర్తించారు. దీంతో కేసు ఎఫ్ఐఆర్ లో మార్పులు చేశారు.
సింగయ్య మృతి కేసులో జగన్ కారు డ్రైవర్ రమణారెడ్డిని ఏ1 గానూ, జగన్ ను ఏ2 గానూ చేర్చారు. ఇదే కారులో ప్రయాణించిన జగన్ పీఏ నాగేశ్వర్ రెడ్డిని ఏ3 గానూ, మాజీ మంత్రులు పేర్ని నాని, విడదల రజనీని ఏ4, ఏ5గానూ చేర్చారు. ఇప్పుడు ఈ కేసులో విచారణ కోసం జగన్ ను రావాలని కోరుతూ ఇవాళ తాడేపల్లిలోని జగన్ ఇల్లు కమ్ వైసీపీ కేంద్ర కార్యాలయంగా ఉన్న భవనానికి వెళ్లారు. అక్కడ పార్టీ కార్యాలయ ఇన్ ఛార్జ్ గా ఉన్న లేళ్ల అప్పిరెడ్డికి జగన్ తరపున నోటీసులు ఇచ్చారు. అలాగే సింగయ్య మృతికి కారణమైన జగన్ ప్రయాణించిన బుల్లెట్ ప్రూఫ్ ఫార్చ్యూనర్ కారు ఏపీ40డీహెచ్2349 ను పోలీసులు సీజ్ చేశారు.

## అమరావతికి మరో 44వేల
# ఎకరాల భూసమీకరణ

ఇవ్వనున్నారు. తెలంగాణ కేబినెట్‌లో బనకచర్లపై వాళ్లు డిస్కస్ చేశారని చంద్రబాబు మంత్రులకు తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే ఏపీ వాడుకుంటుందని సీఎం చంద్రబాబు తెలిపారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని వరద జలాలను మనం వాడుకుంటామని ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని సూచించారు. పోలవరం - బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామన్నారు. ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ కోరారు. పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి అవసరమైతే కేంద్ర ప్రభుత్వ జోక్యం కూడా అవసరమని కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చంద్రబాబు చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని చంద్రబాబు మంత్రులకు సూచించారు.

రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలన్నారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని వాటిని పరిష్కరించాలన్నారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించామని అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీ ఉండాలన్నారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పోగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు.

రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ సెంటర్ నిర్మించాలని అనుకుంటున్నారు. అలాగే రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు.

## బనకచర్లపై అసెంబ్లీలో చర్చిద్దాం డేట్ చెప్పండి

మద్దతు ధరతో పాటు బోనస్ ఇస్తామని మాట ఇచ్చామన్నారు. ఆ మాటపై నమ్మకంతో రైతులు దేశంలోనే అత్యధికంగా వరి పండించే రాష్ట్రంగా నిలబెట్టారన్నారు. 2 కోట్ల 80 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పండించి దేశంలోనే తెలంగాణను మొదటి స్థానంలో నిలిపారన్నారు.
దళారుల దోపిడీని నిలువరించి రైతును ఆదుకున్న చరిత్ర ప్రజాప్రభుత్వానిదిగా రేవంత్ చెప్పుకొచ్చారు. సాంబ వడ్లకు మద్దతు ధరతోపాటు రూ. 500 బోనస్ అందిస్తున్న రాష్ట్రం తెలంగాణ మాత్రమే అన్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను క్యాన్సర్ బారిన పడేసి అప్పగించారని కేసీఆర్‌పై మండిపడ్డారు. మామ శకుని అయితే అల్లుడు శనీశ్వరుడని విమర్శించారు. శకుని మామకు తగ్గట్టు శనీశ్వర అల్లుడు జమై రైతులకు ఏం చేశారని మాట్లాడతుండ్రని ఫైర్ అయ్యారు రేవంత్ రెడ్డి. ఆనాడు రైతు భరోసా ఇవ్వాలంటే కోకాపేటలో భూములు అమ్మారని గుర్తు చేశారు. రైతు రుణమాఫీ చేయాలంటే ఔటర్ రింగ్ రోడ్డును కూడా అమ్మేశారని అన్నారు. రైతుల పేరుతో అప్పులు చేసి దోచుకున్నారని రైతులకు నీళ్లిస్తామని కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొట్టిండ్రని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ముసుగులో, రైతు సెంటిమెంట్ ఆదాయ వనరుగా మార్చుకున్నారని వేల కోట్లు సంపాదించుకున్నారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రం రాకముందు కేసీఆర్ కుటుంబ ఆర్థిక పరిస్థితి ఏంటి? ఇప్పుడు ఏంటీ అని రైతు భరోసా విజయోత్సవ సభ నుంచి ప్రశ్నించారు. "మొయినాబాద్‌లో హరీష్ రావుకు ఫామ్ హౌస్ ఎట్లా వచ్చింది? జన్వాడలో కేటీఆర్‌కు, గజ్వేల్‌లో కేసీఆర్‌కు ఫామ్ హౌస్‌లు ఎట్లా వచ్చినయ్? మీరు వేల కోట్ల అధిపతులయ్యారు? రాష్ట్రానికి 8 లక్షల కోట్ల అప్పు ఎలా వచ్చింది?" అని నిలదీశారు. పదేళ్లలో నిజాం నవాబుల కంటే ధనవంతులయ్యారు కానీ ధనిక రాష్ట్రమైన తెలంగాణ ఇవాళ దివాళా తీసిందని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పదేళ్లు బీఆర్ఎస్ వాళ్లు చేయలేనిది మేం మొదటి ఏడాదిలోనే 60 వేల ఉద్యోగ ఖాళీలు భర్తీ చేశామన్నారు రేవంత్ రెడ్డి. లెక్కబెట్టుకుంటమంటే ఎల్బీ స్టేడియంలో తలలు లెక్కగట్టి అప్పచెప్పి నిరూపిస్తానన్నారు. పదేళ్లలో మీరు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో ప్రజలకు సమాధానం చెప్పగలవా అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. 18 నెలల్లో 1 లక్షా 4 వేల కోట్లు కేవలం రైతుల కోసం ఖర్చు చేసిన రైతు ప్రభుత్వం తమదని చెప్పారు. రైతును రాజుగా చేసి వ్యవసాయాన్ని పండుగ చేసిన ప్రజా పాలన తమదని వివరించారు. దీనిపై చర్చకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నారా అని ప్రశ్నించారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు కొల్లగొడితే 18 నెలల్లో రైతుల కోసం 1 లక్షా 4 వేల కోట్లు ఖర్చు చేసి రైతులను ఆదుకున్న చరిత్ర తమదని వివరించారు రేవంత్ రెడ్డి. వ్యవసాయాన్ని పండుగ చేయాలన్న ఉక్కు సంకల్పంతో ప్రజాప్రభుత్వాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆలోచన చేసి అంచనాకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పదేళ్ల వాళ్ల పాలన ఎలా ఉందో 18 నెలల మా పాలన ఎలా ఉందో చర్చ పెట్టాలని ప్రజలకు రేవంత్ పిలుపునిచ్చారు. కేసీఆర్ కుట్రలు కుతంత్రాలతో కాంగ్రెస్ హయాంలో మొదలుపెట్టిన సాగునీటి ప్రాజెక్టులను ఒక్కటి కూడా పూర్తి చేయలేదన్నారు. కాళేశ్వరం కూలేశ్వరమై లక్ష కోట్లు గోదావరిలో కలిసిపోయినాయ్ అన్నారు. ప్రాజెక్టు కూలిపోయినందుకు నిన్ను కాళేశ్వరంలోనే ఉరి తీసినా తప్పు లేదని అక్కడి రైతాంగం అంటున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కాంట్రాక్టర్లకు 2 లక్షల కోట్లు చెల్లించారని, మరి వెయ్యి కోట్లతో పూర్తి కావాల్సిన కల్వకుర్తి ఎందుకు ఆగిపోయిందని ప్రశ్నించారు. 300 కోట్లతో పూర్తి కావాల్సిన భీమా, 200 కోట్లతో పూర్తి కావాల్సిన నెట్టెంపాడు ఎందుకు పూర్తి కాలేదన్నారు. 6 వేల కోట్లతో పూర్తి కావాల్సిన సీతారామ ప్రాజెక్టు ఎందుకు ఆగిపోయిందని నిలదీశారు. దేవాదుల పూర్తి చేస్తే 4 వేల ఎకరాలు సాగయ్యేవి ఎందుకు పూర్తి చేయలేదని అడిగారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణ ప్రాజెక్టులపై సీమాంధ్రులు నిర్లక్ష్యం వహించారన్న కేసీఆర్ పదేళ్లలో ఇంకొక్క ప్రాజెక్టునైనా పూర్తి చేశారా అని రేవంత్ ప్రశ్నించారు. ఈ దుర్మార్గానికి ఆయన, ఆయన కుటుంబం కారణం కాదా? అని నిలదీశారు. లక్ష కోట్లు దోచుకుని, వేల ఎకరాలు ఆక్రమించుకుని బనకచర్ల విషయంలో తనపై దుర్మార్గపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను చంద్రబాబుతో అంటకాగాలనుకుంటే అక్కడే ఉండేవాణ్ణి కదా? రాజీవ్ గాంధీ ఆశీర్వాదం తీసుకునేందుకు ఇక్కడికి ఎందుకు వచ్చేవాడిని కేసీఆర్ అని ప్రశ్నించారు. సోనియమ్మను నమ్మకద్రోహం చేసిన చరిత్ర నీదైతే తెలంగాణలో ప్రజా ప్రభుత్వం తేవాలని చంద్రబాబును కాదని కాంగ్రెస్ లో చేరి ప్రజలతో కదం కదం కలిపామని గుర్తు చేశారు. నీకు చిత్తశుద్ధి ఉంటే గోదావరి బనకచర్లపై శాసనసభలో చర్చ పెడదాం స్పీకర్‌కు లేఖ రాయాలని కేసీఆర్‌కు రేవంత్ సవాల్ చేశారు. ఆయన చెప్పిన తేదీన అసెంబ్లీ పెట్టించే బాధ్యత మంత్రి శ్రీధర్ బాబు తీసుకుంటారని అన్నారు. గోదావరి జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం చేసిందెవరో ఇద్దరం చర్చిద్దామని అన్నారు.

## రాహుల్ గాంధీ రహస్య విదేశీ యాత్ర

వారమే ఓ రహస్య విదేశీ పర్యటన ముగించుకువచ్చారు. ఇప్పుడు మళ్లీ మరో అజ్ఞాత ప్రదేశానికి విదేశాలకు వెళ్లారు" అని మాలవీయ తన పోస్ట్‌లో ఆరోపించారు. "ఈ తరచూ అదృశ్యమవ్వడాలు ఎందుకు? దేశానికి దూరంగా ఆయనను అంతగా ఆకర్షిస్తున్న విషయం ఏమిటి? లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా, భారత ప్రజలకు ఆయన ఈ విషయాలపై సమాధానం చెప్పి తీరాలి" అని అమిత్ మాలవీయ డిమాండ్ చేశారు. అమిత్ మాలవీయ చేసిన విమర్శలపై కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా స్పందించింది. కాంగ్రెస్ అధికార ప్రతినిధి పవన్ ఖేరా, బీజేపీ ఆరోపణలను ఖండిస్తూ ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ)పై ఎదురుదాడికి దిగారు. "ప్రధానమంత్రి కార్యాలయం ఎప్పటిలాగే తన నీచమైన కుయుక్తులకు పాల్పడుతోంది. వారికి అంతకు మించి ఏమీ తెలియదు" అని పవన్ ఖేరా ఎక్స్ వేదికగా మండిపడ్డారు. "రాహుల్ గాంధీ తన మేనకోడలి గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరయ్యేందుకు లండన్ వెళ్లారు. త్వరలోనే ఆయన తిరిగి వస్తారు" అని ఖేరా స్పష్టం చేశారు. ప్రియాంక గాంధీ వాద్రా, రాబర్ట్ వాద్రాల కుమార్తె మిరాయా వాద్రా యూకేలో తన గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమం జరుగుతోందని తెలిసింది. రాహుల్ గాంధీ న్యూఢిల్లీ నుంచి బహ్రెయిన్ మీదుగా లండన్ వెళ్లినట్లు కాంగ్రెస్ వర్గాలు కూడా ధృవీకరించాయి.

# ఫోన్ ట్యాపింగ్
## ఎవరి ఆదేశాలతో చేశారు.?

అని తెలుసుకున్నారని చెప్పారు. "ఈ ట్యాపింగ్ వ్యవహారం 2018 నుంచి జరుగుతోంది. నేను హుజూరాబాద్ ఎన్నికల్లో పోటీ చేసిన నాటి నుంచి నా ఫోన్ ట్యాపింగ్ చేసి నన్ను టార్గెట్ చేశారు. నన్ను ఓడించేందుకు ప్రయత్నం చేశారు. 2021లో హుజూరాబాద్ ఉపఎన్నికలు వస్తే ఆరునెల పాటు ఎన్నికల ప్రచారం జరిగితే, నేను ఏ కార్యకర్తలతో మాట్లడుతున్నాను, ఏం మట్లడుతున్నాను అనేది ట్యాప్ చేసి వారి ఇళ్లకు వెళ్లి... నాతో మాట్లాడిన వారిని బెదిరించేవారు. డబ్బులు, పదవి ఆశ చూపి, అధికారంతో బెదిరించిన ఆధారాలు సిట్ అధికారులు చూపించారు. వారి మధ్య జరిగిన సంభాషనల కూడా కాల్ డేటా కూడా ఈరోజు సిట్ అధికారుల చూపించారు. 2023లో తాను గజ్వేల్‌లో పోటీ చేసినప్పుడు, హుజురాబాద్‌లో పోటీ చేసినప్పుడు ఇదే దుర్మాగమైన పద్ధతి కొనసాగించారు. మునుగోడు ఉపఎన్నికల సమయంలో మేం ఎవరితో మాట్లడుతున్నాం, ఏం తింటున్నాం, ఎక్కడ పడుకుంటున్నాం. ఇలా ఇవన్నీ తెలుసుకునేవాళ్లు. " అని ఈటల ఆందోళన వ్యక్తం చేశారు. "ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ విచారణ ప్రారంభించి ఏడాదిన్నర గడచిపోయింది. ఈ ప్రభుత్వ వచ్చాక అనేక కమిషన్లు వేశారు.

విద్యుత్ కొనుగోలుపై కమిషన్ వేశారు, ఏమైందో తెలియదు. ఫోన్ ట్యాపింగ్‌పై కమిషన్ వేశారు, ఇప్పటకీ ట్యాపింగ్ కమిషన్ ఏం చేస్తుందో ఎవరికీ తెలియదు. కాళేశ్వరంపై కమిషన్ వేశారు. ఏం చేస్తున్నారో తెలియదు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి నిజాయితీ ఉండాలి. బీఆర్ ఎస్, బిజెపిలు ఒకటని చెప్పే రేవంత్ రెడ్డి ఇప్పుడు సమాధానం చెప్పాలి. మీరు బీఆర్ ఎస్ తో తెరచాటు ఒప్పందం లేకపోతే, లాలూచీ పడకపోతే.. ఎందుకు తూతూ మంత్రంగా విచారణ జరుగుతుంది. విచారణ రిపోర్ట్స్ ఎందుకు బయటపెట్టడంలేదో సమాధారం చెప్పాలి. ప్రభాకర్ రావు చట్టానికి లోబడి పనిచేయలేదు. కేసీఆర్ అధికారంలో ఉన్నంత కాలం కేసీఆర్ ఇష్టానికి లోబడి మాత్రమే పని చేశారు. నిబంధనలకు విరుద్దంగా ఎస్ ఐబిలో ప్రభాకర్ రావు పదివీ విరణమణ తరువాత కూడా కావాలనే కేసీఆర్ కొనసాగించారు. ప్రణీత్ రావు, భుజంగరావు, రాధాకృష్ణరావు ఇలా ఎవరైనా పైన అధికారులు ఆదేశాలు మాత్రమే పాటించామని చెప్పారు. రాష్ట్ర గవర్నర్, జడ్జిలు, మంత్రులు, ఎమ్మెల్యేల ఫోన్లు ట్యాప్ చేయడం అత్యంత దుర్మార్గం. 1975 లో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని తలపించేలా తిరిగి కేసీఆర్ పాలన రోజులు కనిపించాయి.

సాక్ష్యాధారాలు ఎందుకు కాల్చేశారనేది సమగ్ర విచారణ జరగాలి. ప్రజాస్వామ్యంపై విశ్వాసం పెరగాలంటే ఎంతటివారైనా తప్పకుండా విచారణ చేయాల్సిందే. లేకపోతే ఈ ప్రభుత్వం కూడా వారితో కుమ్మక్కైయిందని భావించాల్సి వస్తుంది." అని హెచ్చరించారు. "నా ఫోన్ తోపాటు , నా భార్య జమున ఫోన్ నెంబర్ కూడా ట్యాప్ చేశారు. నా భార్య పంపే మెసేజ్ లు కూడా చదివేవారు. ఆ మెసేజ్ ల లిస్ట్ సిట్ అధికారులు నా ముందు పెట్టారు. ఇవన్నీ మీవేనా అని అడిగారు. ఇవన్నీ క్షూడా మావేనని సిట్ ముందు చెప్పాను.

మా పార్టీ నాయకులు వందల మందిపై నిఘా పెట్టారు. ప్రణీత్ రావుతో పాటు అనేక మంది నిందితులు ప్రభాకర్ రావు చెబితేనే ఫోన్ ట్యాప్ చేశామని చెప్పారు. ప్రభాకరావు నా కింది ఉన్న అధికారులు తాను చెప్పినవారి ఫోన్లతో పాటు చెప్పనివారి ఫోన్లు కూడా ట్యాప్ చేశారని చెప్పారు. ఈ మొత్తం వ్యవస్థలు సిఎం కేసీఆర్ కంట్రోల్ లో ఉండేవి. నేనూ నా భార్య మాట్లాడుకున్న మాటలు కూడా విన్నారంటే ఎంత నీచానికి ఒడిగట్టారో అర్థం చేసుకోవచ్చు. ఈ ప్రభుత్వానికి ధైర్యం లేకపోతే ఫోన్ ట్యాపింగ్ కేసు సిబిఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తున్నాము.

## చెప్పిన పని చేయరా.?

ఫోకస్ పెట్టాలి. పార్టీ నాయకులు అంతా ఐక్యంగా పని చేయాలి. పార్టీ కమిటీలలో ఉన్న నాయకులు గ్రౌండ్ లెవెల్‌లో పని చేయాల్సిందే. పని చేస్తేనే పదవులు వస్తాయి. పార్టీ కష్ట కాలంలో పని చేసిన వారికి పదవులు ఇచ్చాం. లక్ష్యాన్ని నిర్దేశించుకుని పార్టీ నాయకులు పని చేయాలని సూచిచారు. మార్కెట్ కమిటీలు, టెంపుల్ కమిటీలు వంటి నామినేట్ పోస్టులు భర్తీ చేసుకోవాలి. పార్టీ నాయకులు క్రమ శిక్షణతో వ్యవహరించాలన్నారు. పదువులను వెంటనే భర్తీ చేయాలని.. కార్యకర్తలను నారాజ్ చేయవద్దన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అనేక సామాజిక అంశాలను కూడా ప్రభుత్వం పరిష్కరించింది. రాబోయే రోజుల్లో అనేక సవాళ్లను ఎదుర్కోబోతున్నాం. డిలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లు, జమిలి ఎన్నికలు లాంటి అంశాలు మన ముందుకు రాబోతున్నాయన్నారు. నేను గ్రామాల్లోకి వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానని అందరూ రెడీ కావాలని పిలుపునిచ్చారు. కార్యకర్త స్థాయి నుంచి అనేకమంది ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా, పీసీసీ అధ్యక్షులుగా ఎదిగారు పార్టీ లో బాధ్యతలు నిర్వహిస్తే పదవులు వచ్చి తీరుతాయని తెలిపారు. నాకు కాంగ్రెస్ పార్టీ భాద్యతల తోనే ముఖ్యమంత్రి పదవి దక్కింది పార్టీ బాధ్యతలు మోసిన 65 మందికి ప్రభుత్వం లో పదవులు ఇచ్చాం పార్టీ పదవులు వచ్చాయని పనిచేయకపోతే వారిని పీసీసీ అధ్యక్షుడు పక్కన పెడతారు. కార్యకర్తల ఎన్నికలు రాబోతున్నాయి స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలను గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. మళ్లీ కాంగ్రెస్ అధికారం లోకి తీసుకురావలసిన బాధ్యత మీదే పార్టీ నిర్మాణం లో మీరు బాధ్యత తీసుకోవాలి అధికారం వచ్చిన సంవత్సరంలో 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం 18 నెలల్లో రైతుల కోసం లక్షా నాలుగు వేల కోట్లు ఖర్చు పెట్టాం, దేశం లో ఏ ప్రభుత్వం రైతుల కోసం ఇంత ఖర్చు చేయలేదన్నారు. విద్యార్థులకు 200 శాతం కాస్మెటిక్ చార్జీలు, 40 శాతం డైట్ చార్జీలు పెంచామని గుర్తు చేశారు. 100 ఏళ్ల కులగణన కలను నెరవేర్చామని కులగణన చేసి మోడీ ప్రభుత్వానికి సవాల్ విసిరామన్నారు. కేంద్రం మెడలు వంచి దేశం లో కులగణన చేపట్టాలని నిర్వహించేలా చేశామని ఎస్సీ వర్గీకరణ కోసం 35 ఏళ్ళ నుంచి పోరాటం చేశారు, అనేక మంది త్యాగాలు చేశారు, ఎస్సీ వర్గీకరణ చేసి సమస్యకు పరిష్కారం చూపించామని గుర్తు చేశారు. పెట్టుబడుల కోసం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను తీసుకొచ్చాం, పార్టీ నిర్మాణం లో క్రియాశీలక పాత్ర పోషించాలనినారు. పార్టీ పదవి అని చిన్న చూపు చూడొద్దు రేపు గొప్ప అవకాశాలు ఇచ్చేది పార్టీ పదవులేనన్నారు. 2029 లో పార్టీ 2 వ సారి అధికారం లోకి వస్తే పదవులన్నీ మీకే వస్తాయన్నారు. 10 ఏళ్ల బీఆర్ ఎస్ పాలనకు, 18 నెలల కాంగ్రెస్ పాలన పైన బహిరంగ చర్చకు సవాల్ చేయాలి 18 నెలల్లో మన ప్రభుత్వం ఏం చేసిందో ప్రజలకు చెప్పాలని సూచించారు.

## మళ్లీ తెలంగాణకు ఐఏఎస్ కాట అమ్రపాలి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఏపీ క్యాడర్ లో ఉన్న ఐఏఎస్ అధికారిణి అమ్రపాలి మళ్లీ తెలంగాణ క్యాడర్ కు వెళ్లనున్నారు. ఈ మేరకు డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ క్యాడర్ కు చెందిన ఆమెను రాష్ట్ర విభజన తర్వాత ఏపీకి కేటాయించారు. అయితే ఆమె తెలంగాణలోనే కొనసాగారు. తర్వాత కేంద్ర సర్వీసులకూ వెళ్లారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు. అక్కడ గ్రేటర్ కమిషనర్ తో పాటు కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ ఏపీ క్యాడర్ లోనే రిపోర్టు చేయాలని ఆదేశించింది. దాంతో తెలంగాణలో రిలీవ్ అయి ఏపీలో రిపోర్టు చేశారు. అయితే తెలంగాణ క్యాడర్‌లోనే ఉండాలనుకుని ఆమె చేసిన ప్రయత్నాలు చివరికి విజయవంతం అయ్యాయి. మళ్లీ తెలంగాణ క్యాడర్ లో చేరనున్నారు. రాష్ట్ర విభజన తర్వాత సివిల్ సర్వీసు అధికారుల కేటాయింపు కోసం ఖండేకర్ కమిటీని నియమించారు. ఆ కమిటీ సిఫారసుల ఆధారంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ కేడర్ కేటాయించింది. అయితే ఆ నివేదికలో పేర్కొన్న పలువురు తమ క్యాడర్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ కేంద్రానికి, క్యాట్‌కు దరఖాస్తుకు పెట్టుకున్నారు. ఏపీకి కేటాయించిన ఎక్కువ మంది తాము తెలంగాణ స్థానికతతో ఉన్నామని తమకు తెలంగాణ క్యాడరే కావాలని ఉండిపోయారు. అలాంటి అధికారి అయిన సోమేష్ కుమార్ తెలంగాణలో సీఎస్‌గా ఉండగా కోర్టు ఏపీకి వెళ్లాల్సిదేనని స్పష్టం చేసింది. దాంతో ఆయన తెలంగాణ నంచి రిలీవ్ అయి ఏపీలో రిపోర్ట్ చేసి వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్నారు. తర్వాత అమ్రపాలికి కూడా దాదాపుగా అదే పరిస్థితి వచ్చింది. హైదరాబాద్ కమిషనర్ గా ఉన్న ఆమె ఉన్న పళంగా ఏపీలో రిపోర్టు చేయాల్సిన పరిస్థితి వచ్చింది. అక్కడ చేరినా అంత యాక్టివ్ గా లేరు. మళ్లీ తెలంగాణకు వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తూ ఎక్కువగా సెలవుల్లో గడిపారు. ఖండేకర్ కమిటీ సిఫారసులు చేసిన సమయంలో స్థిర నివాసం అనే కాలమ్‌ను కీలకంగా తీసుకున్నారు. యూపీఎస్సీకి దరఖాస్తు చేసిన సమయంలో కాట అమ్రపాలి తన పర్మినెంట్ అడ్రస్‌గా విశాఖ పట్నంను పేర్కొన్నారు. ఖండేకర్ కమిటీ నివేదిక ఇచ్చిన తర్వాత ప్రత్యూష్ సిన్హా కమిటీ ఆ నివేదిక ఆధారంగా క్యాడర్ ను కేటాయించింది. దీన్ని పరిగణనలోకి తీసుకున్న ఖండేకర్ కమిటీ ఆమెను ఏపీకి కేటాయించింది. అయితే తనను తెలంగాణ స్థానికురాలిగా పరిగణించి తెలంగాణకే కేటాయించాలని ఆమె అప్పీల్ చేసుకున్నారు. ప్రత్యూష్ సిన్హా కమిటీ మొదట్లోనే ఆమె అభ్యర్థనను తిరస్కరించింది. హైకోర్టు కూడా ఖండేకర్ కమిటీ ఆధారంగా ప్రత్యూష్ సిన్హా కమిటీ చేసిన సిఫారసులనే అమలు చేయాలని స్పష్టం చేసింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత వరంగల్ జిల్లాకు కలెక్టర్ గా చేసిన అమ్రపాలి తర్వాత కేంద్రమంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి ఓఎస్డీగా ప్రధానమంత్రి కార్యాలయంలోనూ పని చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ తెలంగాణకు వచ్చారు రేవంత్ సర్కార్ లో ఆమెకు కీలక పోస్టులు దక్కాయి. హఠాత్తుగా ఏపీకి వెళ్లాల్సి వచ్చింది. ఇప్పుడు మళ్లీ క్యాడర్ మార్చుకోవడంతో మళ్లీ కీలక స్థానాల్లో పోస్టింగ్ దక్కే అవకాశాలు ఉంటాయని భావిస్తున్నారు.

## హైదరాబాద్‌లో
# ఆకాశన్నంటున్న భూమి రేట్లు

గజం ధర రెండు లక్షల పైగా పలకడం నగరవాసులను ఆశ్చర్యానికి గురిచేస్తుంది. హైదరాబాద్ పరిధిలోని హౌసింగ్ బోర్డు స్థలాల వేలం ప్రక్రియను కేపీహెచ్బీ లో సోమవారం నిర్వహించారు. కమర్షియల్ స్థలాల వేలంలో 53 మంది వరకు పోటీదారులు పాల్గొన్నారు. గచ్చిబౌలిలో 4 స్థలాలను వేలం వేయగా హాట్ కేక్ లా అన్నీ కొనేశారు.

కుక్కలపార్కును ఆనుకుని ఉన్న 1,487 చదరపు గజాల స్థలం వేలం వేయగా, గజానికి రూ.1.20 లక్షలుగా ధర నిర్ణయించారు. వేలంలో పోటీ పడి మరి ఒక్క గజం రూ.2.22 లక్షల చొప్పున రూ.33 కోట్లకు ఒక పోటీదారు దక్కించుకున్నారు. మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం చింతల్ లోని ఎంజీఐ 10 స్థలాలు వేలంలోకి రాగా, 3 స్థలాలు అమ్ముడుపోయాయి. వీటి వేలం ద్వారా సుమారు రూ.8 కోట్ల ఆదాయం సమకూరింది. బాచుపల్లిలో 8 ప్లాట్లను వేలం వేస్తే 4 కొన్నారు. బీ-1 బ్లాక్ లోని ఎఫ్17 ప్లాటు అత్యధికంగా రూ.18.21 లక్షల ధరకు అమ్ముడుపోయింది. వేలం ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.65 కోట్ల ఆదాయం సమకూరగా, గచ్చిబౌలి భూముల వేలం ద్వారా 55 కోట్ల రూపాయలు వచ్చాయని హౌసింగ్ బోర్డు కమిషనర్ గౌతమ్ వేలం వివరాలు తెలిపారు.

## హైదరాబాద్‌లో
# హైడ్రా చెరువుల పరిరక్షణ

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ నగరంలో వరద ముప్పును తగ్గించి, పర్యావరణాన్ని పరిరక్షించే దిశగా హైడ్రా కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా నగరంలోని చారిత్రక గొలుసుకట్టు చెరువుల పునరుద్ధరణకు నడుం బిగించింది. వర్షాకాలంలో నీరు రోడ్లు, నివాస ప్రాంతాలను ముంచెత్తకుండా నేరుగా చెరువుల్లోకి చేరేలా చూడటమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది.

తొలి విడతగా ఆరు చెరువులను పునరుద్ధరించే పనులను హైడ్రా ప్రారంభించింది. చెరువులు, నాలాల పరిరక్షణ అత్యంత ఆవశ్యకమని, వీటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని హైడ్రా స్పష్టం చేసింది. దురదృష్టవశాత్తూ అనేక చెరువులు, నాలాలు ఆక్రమణలకు గురవుతున్నాయని, దీనివల్ల నగరంలో వరద సమస్య తీవ్రమవుతోందని ఆందోళన వ్యక్తం చేసింది. ఈ ఆక్రమణలను అరికట్టేందుకు నగర పౌరుల సహకారం కూడా ఎంతో కీలకమని హైడ్రా అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో, ప్రజలు తమ పరిసరాల్లో చెరువులు, నాలాలు కబ్జాకు గురవుతున్నట్లు గమనిస్తే వెంటనే సమాచారం అందించాలని హైడ్రా విజ్ఞప్తి చేసింది. ఇందుకుగాను ప్రత్యేక వాట్సాప్ నెంబర్ 8712406899 ను కేటాయించింది.

కబ్జాకు సంబంధించిన ఫొటోలు, వీడియోలతో పాటు, ఆ ప్రాంతాన్ని స్పష్టంగా తెలియజేసే లొకేషన్‌ను కూడా ఈ వాట్సాప్ నంబర్‌కు పంపించాలని సూచించింది. ఇవే కాకుండా 'కమిషనర్ హైడ్రా' పేరిట ఉన్న అధికారిక ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ ఖాతాల ద్వారా కూడా ప్రజలు సమాచారాన్ని చేరవేయవచ్చని హైడ్రా తెలిపింది.
అత్యవసరమైతే, హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథ్‌కు నేరుగా 7207923085 నంబర్ ద్వారా కూడా సమాచారం అందించవచ్చని ఒక ప్రకటనలో పేర్కొంది. ప్రజల భాగస్వామ్యంతోనే చెరువుల పరిరక్షణ సాధ్యమవుతుందని, నగరాన్ని వరదల నుంచి కాపాడుకోవచ్చని హైడ్రా ఆశాభావం వ్యక్తం చేసింది.

# అది ఫేక్ వీడియో అంటారా.?

విమర్శనాస్త్రాలు సంధించారు. ప్రతి విషయంలోనూ జగన్ ప్రజలను వంచించారని, అధికారం చేతిలో ఉన్నప్పుడు ప్రజల వద్దకు వెళ్లని ఆయన, ఇప్పుడు ఓటమి తర్వాత జన సమీకరణ పేరుతో బల ప్రదర్శనలకు దిగుతున్నారని ఆమె మండిపడ్డారు. మాజీ సీఎం జగన్ పల్నాడు జిల్లా పర్యటన సందర్భంగా సింగయ్య అనే వ్యక్తి మృతి చెందిన విషాద ఘటనపై షర్మిల స్పందించారు. జగన్ కారు సైడ్ బోర్డుపై నిలబడి ప్రయాణించడం మొదటి తప్పని, ఆయన షేక్ హ్యాండ్ ఇస్తున్న సమయంలోనే ఈ దురదృష్టకర సంఘటన చోటుచేసుకుందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనకు సంబంధించిన వీడియోను ఫేక్ అని ప్రచారం చేయడం అత్యంత దురదృష్టకరమని ఆమె వ్యాఖ్యానించారు.జగన్ తీరును తూర్పారబడుతూ షర్మిల, "జగన్‌కు ఏ నిబంధనలు, ఆంక్షలు వర్తించవా? మూడు వాహనాలకు అనుమతి ఉంటే, ఏకంగా ముప్పై వాహనాలతో వెళుతున్నారు. కార్ల కింద అమాయకులను నలిపేస్తూ, మానవత్వం గురించి మాట్లాడటం ఎంతవరకు సమంజసం?" అని తీవ్రంగా ప్రశ్నించారు. అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై సమాధానం చెప్పే ధైర్యం కూడా జగన్‌కు లేదని ఆమె దుయ్యబట్టారు. "రుషికొండలను ఎందుకు బోడిగా మార్చారు? మద్యపాన నిషేధం అమలు చేస్తామని హామీ ఇచ్చి, మద్యం కుంభకోణానికి ఎందుకు పాల్పడ్డారు?" అంటూ జగన్‌పై ప్రశ్నల వర్షం కురిపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని తిరిగి నిలబెట్టాల్సిన అవసరం ఉందని భావించే అధిష్ఠానం తనను ఇక్కడికి పంపిందని షర్మిల తెలిపారు. తనకు, జగన్‌కు మధ్య ఉన్న వ్యక్తిగత విభేదాలు రాష్ట్రం ఎదుర్కొంటున్న సమస్యలతో పోలిస్తే చాలా చిన్నవని ఆమె అన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే తమ మధ్య విభేదాలు తలెత్తాయని ఆమె వెల్లడించారు. బీజేపీకి వ్యతిరేకంగా పోరాడగలిగే సత్తా కాంగ్రెస్ పార్టీకి మాత్రమే ఉందని షర్మిల ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# రెంటపాళ్ల ఘటనలో తప్పెవరిది...

**గుంటూరు** : తప్పా.. తప్పున్నర..! మనం మామూలుగా తప్పు చేసినప్పుడు వాళ్లని మందలించడానికి ఉపయోగించే ఓ మాట..! ఇప్పుడు దాని గురించి మనం మాట్లాడుకోవాల్సిన సందర్భం వచ్చింది. ఐదు రోజుల కిందట జగన్ మోహనరెడ్డి పర్యటన సందర్భంగా జరిగిన ఓ దుర్ఘటనకు దీనికి సంబంధం ఉంది. వైఎస్సార్సీపీ అధినేత జగన్ మోహనరెడ్డి వాహనం కింద పడి ఓ వ్యక్తి చనిపోయిన వీడియో ఒకటి తిరుగుతోంది. ఆ పార్టీని టార్గెట్ చేస్తూ.. వచ్చే వీడియో నిజమా.. అబద్ధమా??అన్న అనుమానాలు జనాలకు వచ్చాయి. అంతకంటే ముందు పోలీసులు మరో వాహనం కింద పడి ఓ వ్యక్తి చనిపోయినట్లు చెప్పారు. ఇప్పుడు.. నేరుగా జగన్ వాహనం కిందనే పడ్డట్లు కేసు నమోదు చేశారు.ఈ వీడియో నిజం అయితే పోలీసులు ముందుగా వేరేలా ఎందుకు చెప్పారు?? ఇది ఫ్యాబ్రికేటేడా అన్న అనుమానాలు జఅఖ వ్యక్తం చేస్తోంది. పోలీసులు ముందుగా తప్పు చేశారు అంటోంది.. ఒక వేళ పోలీసులు నిర్ధారించుకోకపోవడం తప్పైనా? తెలిసీ ఆ విషయాన్ని జూఖీఅఖ దాచిపెట్టడం తప్పున్నర అనే వాదన ఉంది. ఈ విషయంలో వైసీపీ చేసింది ఇంకా పెద్ద తప్పు అని ప్రభుత్వం టీడీపీ వర్గాలు అంటున్నాయి. ఈ డిబేట్ కు దారితీసిన పరిస్థితులేంటో ఓ సారి డీకోడ్ చేద్దాం..ఈనెల 18వ తేదీన వైఎస్ జగన్ మోహనరెడ్డి పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం రెంటపాళ్ల గ్రామంలో చనిపోయిన తమ కార్యకర్త విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వెళ్లారు. భారీగా వాహనాలతో ? జనాలతో వెళ్లేందుకు పోలీసులు పర్మిషన్ ఇవ్వలేదు. కాన్వాయ్‌లో మూడు వాహనాలకు.. 100 మంది వెళ్లేందుకు అనుమతి ఇచ్చారు. అయితే జగన్ పర్యటనకు భారీ ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. ఇందులో ఏటుకూరు బైపాస్‌లో రోడ్డులో జగన్ కాన్వాయ్ వెళుతుండగా.. భారీగా తోపులాట జరిగి వాహనం కింద పడి ఒకరు.. తొక్కిసలాటలో మరో చోట మరో వ్యక్తి చనిపోయారు. కాన్వాయ్‌లో ప్రైవేట్ వాహనం తగిలి వ్యక్తి చనిపోయారని గుంటూరు పోలీసులు అధికారికంగా ప్రకటించారు. ఆ కార్యక్రమంలో రప్పా రప్పా ప్లకార్డులు.. వాటిపై కేసులు , నరుకుతాం.. అనే ప్లకార్డులకు ఆ తర్వాత రోజు "అయితే తప్పేంటి" జగన్ మోహనరెడ్డి సమర్థింపులు ఇవన్నీ పాత విషయాలే.. ఇప్పుడు కొత్త సంగతేంటంటే.. ఆ రోజు కార్యకర్త చనిపోయింది ప్రైవేట్ వెహికిల్ కింద పడి కాదు.. జగన్ కారు కిందనే అని..!వీడియో–1: . జగన్ పర్యటనలో చనిపోయిన ఇద్దరిలో ఒకరు కాన్వాయ్‌లో వాహనం తగిలి చనిపోయారని పోలీసులు చెప్పారు. కానీ ఇప్పుడు జగన్ మోహనరెడ్డి ప్రయాణిస్తున్న వాహనం కిందనే ఆ వ్యక్తి పడిపోయినట్లుగా ఓ వీడియో బయటకు వచ్చింది. దీని ఆధారంగానే ఈ కేసులో జగన్ వాహనాన్ని నడిపిన డ్రైవర్ ను o1, జగన్ ను o2, వాహనం కొన్న ఆయన ూాఅ,జగన్ ఖం, పల్నాడు పర్యటనకు ఇన్ చార్జులుగా ఉన్న పేర్నినాని, విడుదల రజినీపై కేసులు నమోదయ్యాయి.జగన్ ఓవైపు జనాలకు అభివాదం చేసుకుంటూ.. వెళ్తున్నారు. వాహనం నెమ్మదిగా మూవ్ అవుతోంది. బ్యానెట్‌పై మరో వ్యక్తి ఉన్నారు. జనాలు విపరీతంగా ఉండటంతో వాహనం కింద ఎవరైన పడే విషయం గుర్తించే పరిస్థితి లేదు.సంఘటన జరిగిన 5 రోజుల తర్వాత ఈ వీడియో ఇప్పుడు ఎందుకు వచ్చింది. జగన్ వాహనం కింద మనిషి పడితే.. కాన్వాయ్‌లో ఇతర వాహనం అని ఎందుకు చెప్పారు.జగన్ పర్యటనలో రక్షణగా ఉండాల్సిన పోలీసులు ఎందుకు లేరు. వాహనం కింద మనిషి పడితే దానిని ఎ?ందుకు సరిగ్గా రిపోర్టు చేయలేదు.వాహనం కింద మనిషి పడితే అందులో ప్రయాణించే వ్యక్తులపై కేసు పెడతారా.. డ్రైవర్ పైన పెడతారా..ఆ వీడియో కేవలం కొన్ని సెకన్లు మాత్రమే ఎందుకుంది.. దానికి ముందూ వెనుకా ఎందుకు లేదు.. ఇది ంఎ జనరేటేడ్ వీడియో ఎందుకు కాదు.. ? వైఎస్సార్సీపీ సంధిస్తున్న ప్రశ్నలు... ఈ వీడియోలో జగన్ మోహనరెడ్డి వాహనం కింద మనిషి పడటానికి ముందు.. కొంతమంది వ్యక్తులు గట్టిగా అరుస్తూ.. డ్రైవర్‌ను హెచ్చరిస్తున్న విజువల్స్ ఉన్నాయి.

అప్పటికే వాహనం సింగయ్య పైకి ఎక్కి ఉండొచ్చు.. దానిని వెనక్కు వెళ్లమని చెబుతున్న విజువల్స్ ఉన్నాయి.యాక్సిడెంట్ జరిగే సమయంలో వారికి తెలియక పోయినా.. జరిగిన తర్వాత కచ్చితంగా తెలిసే అవకాశం ఉంటుంది,.అలా ఓ వ్యక్తి వాహనం కింద పడిపోతే.. నిర్లక్ష్యంగా వదిలి ఎలా వెళ్లారు. కాన్వాయ్‌లోని వాహనం ద్వారా ఎందుకు ఆసుపత్రికి తీసుకెళ్ల లేదు.తమ వాహనం కింద పడి వ్యక్తి చనిపోతే బాధ్యతాయుతమైన వ్యక్తులుగా అది తమ వెహికిల్ అన్న విషయాన్ని పోలీసులకు ఎందుకు చెప్పలేదుజగన్ ర్యాలీకి అనుమతి లేదు.. అలాంటప్పుడు.. ఆయన వాహనానికి రక్షణగా పోలీసులను ఎందుకు ఏర్పాటు చేస్తారు.. పైగా గుంటూరు దగ్గర నుంచి సత్తెనపల్లి వరకూ 50 కిలోమీటర్లు రోప్ పార్టీ ఏర్పాటు ఎందుకు చేస్తారు.. ? అది ప్రాక్టికల్‌గా సాధ్యం కాదు.. ఆయనకు ఆ ప్రోటోకాల్ కూడా లేదుఇదీ టీడీపీ అనుకూలంగా ఉండేవారు.. జగన్ చేసింది తప్పు అని వాదించే వాళ్లు చేస్తున్న వాదనలు.మొత్తం మీద చూస్తే.. ఈ పర్యటనలో ప్రమాదం అన్నది అనుకోకుండానే జరిగింది

. బహుశా ఆ విషయాన్ని ఆ సమాయనికి జగన్ గుర్తించేందుకు అవకాశం లేదు. కానీ.. వాహనం కింద నుంచి మనిషిని తీసినప్పుడు... కనీసం డ్రైవర్‌కు .. అతని ద్వారా ఆయనకు తెలిసే అవకాశం ఉంది. అప్పటికప్పుడు కాకపోయినా.. ఆ రోజు సాయంత్రానికైనా తెలిసే అవకాశం ఉంది. ఇది తెలిసి కూడా పోలీసులకు తమ వాహన ప్రమాదంలో వ్యక్తి చనిపోయాడని ఎందుకు చెప్పలేదు అన్నది అసలైన ప్రశ్న.ఈ ప్రమాదం జరిగిన రోజు.. గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ కాన్వాయ్‌లోని ఓ ప్రైవేట్ వెహికిల్ తగిలి వ్యక్తి చనిపోయాడని చెప్పారు. ఈ విషయాన్ని సరిగ్గా నిర్ధారించుకోవడంలో వారు పూర్తిగా ఫెయిల్. అలాగే పబ్లిక్ గా జరిగిన ఓ ప్రమాదంలో అసలు నిజం ఏంటన్నది 5రోజుల వరకూ చెప్పలేకపోవడం ప్రభుత్వం ఫెయిల్యూర్.. ఇంటెలెజెన్స్ ఈ విషయంపై అదే రోజు నివేదిక ఇచ్చిందో లెదో తెలీదు.. ఇవ్వకపోతే వాళ్లుకూడా ఫెయిల్యూర్ అనాలి. విషయాన్ని సరిగ్గా ముందే గుర్తించకపోవడంలో పోలీసుల తప్పు ఉందన్నది నిజమే.. కానీ దానిని తమకు అనుకూలంగా వైఎస్సార్సీపీ వాడుకోలేదా అన్న విమర్శలు వస్తున్నాయి. అందుకే వారిపై కేసులు నమోదయ్యాయి. ఉద్దేశ్య పూర్వకంగా ఓ యాక్సిడెంట్ కేసును దాచిపెట్టారన్న దానిపైనే కేసులు నమోదు చేశారు.

అన్ని వీడియోలు పరిశీలించిన తర్వాత ముందుగా నమోదు చేసిన కేసులో సెక్షన్లు మార్చారు. మొదట భారత న్యాయ సంహిత ఃఔౕ 106 (1) కింద నమోదు చేసిన కేసును ఃఔౕ 105 గా మార్చారు. ఃఔౕ 105, 49కింద కేసు నమోదు చేశారు. దీనిని కల్బబుల్ హోమిసైడ్ అబీశ్రీజూజీఎశ్రీవ ఊనీఎతిఇతిటవ అంటే ఓ వ్యక్తి మరణానికి కారణం అవ్వడం.. మర్డర్ చేయాలన్న తలంపుతో కాదు కానీ.. ఓ వ్యక్తి మరణానికి తెలిసి కూడా కారణమవ్వడం కింద పరిగణిస్తారు. సెక్షన్ 49 అనేది ఓ వ్యక్తి నేరపూరిత చర్య చేయడానికి తెలిసీ సహకరించడం కింద పరిగణిస్తారు. నేరంతో నేరుగా సంబంధం లేకున్నా.. నేరం చేయడానికి సహకరించారని.. నేరం చేసిన వ్యక్తికి అర్హమైన శిక్షనే వీళ్లకూ వర్తింపచేయాలని ఈ సెక్షన్ చెబుతుంది.ఇక రాజకీయంగా టీడీపీ అయితే తన వాహనం కింద పడి మనిషి చనిపోయిన విషయం బయట వాళ్లకు అర్థం కాలేదు. కానీ ఆ వాహనాన్ని నడిపిన డ్రైవర్‌కు తెలుస్తుంది కదా.. తెలిసీ అదే రీతిలో యాత్ర ఎలా సాగించారు. కనీసం ఆ కుటుంబాలను ఎందుకు పరామర్శించలేదు... ? అని ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే జగన్ వాహనం డ్రైవర్ ఎందుకు తన వాహనాన్ని పోలీసులకు సరెండర్ చేసి లొంగిపోలేదు.. ? పోలీసులు పొరపాటున మరో వాహనం పేరు చెప్పినా సరే.. బాధ్యతాయుతంగా వ్యవహరించి లొంగిపోవాలి కదా.. అని ప్రశ్నిస్తున్నారు. మొదటి రోజు జగన్ కు కూడా ఈ విషయం తెలిసి ఉండకపోవచ్చు.. కానీ ఈ ఐదు రోజుల్లో కచ్చితంగా ప్రమాదం జరిగింది తన వాహనం ద్వారానే అని తెలిస్తుంది. తెలిసీ ఎందుకు దాచారు అన్నది ప్రధానమైన ప్రశ్న. ఇప్పుడు దానికి వైసీపీ సమాధానం ఇవ్వలేకపోతోంది

# కాళ్లలో ఈ 5 మార్పులు

# కిడ్నీ డ్యామేజికి సంకేతాలు కావచ్చు

శరీరంలో కొన్నిసార్లు పైకి కనిపించని అనారోగ్య సమస్యలకు సంకేతాలు మన కాళ్ల ద్వారా వ్యక్తమవుతుంటాయి. ముఖ్యంగా, మూత్రపిండాల (కిడ్నీలు) పనితీరు మందగించినా లేదా ఒత్తిడికి గురైనా, ఆ ప్రభావం కాళ్లపై కొన్ని లక్షణాల రూపంలో కనిపిస్తుంది. చాలామంది వీటిని సాధారణ అలసట, వయసు పైబడటం లేదా సరిగ్గా కూర్చోకపోవడం వల్ల కలిగే ఇబ్బందులుగా భావించి తేలికగా తీసుకుంటారు. కానీ, ఈ చిన్న మార్పులను సకాలంలో గుర్తిస్తే కిడ్నీ సమస్యలను ప్రాథమిక దశలోనే గుర్తించి, తగిన చికిత్స పొందడానికి ఆస్కారం ఉంటుంది. వైద్య నిపుణుల అభిప్రాయం ప్రకారం, కాళ్లు మరియు పాదాలలో కనిపించే కొన్ని అసాధారణ లక్షణాలు కిడ్నీ సమస్యలకు తొలి సంకేతాలు కావచ్చు. అవేంటో వివరంగా చూద్దాం.

### చీలమండల వాపు (ఎడెమా)

చీలమండల చుట్టూ, పాదాలలో, కొన్నిసార్లు ముఖం మరియు చేతులలో కూడా వాపు కనిపించడం కిడ్నీ సమస్యలకు ఒక ప్రధాన సూచిక. మూత్రపిండాలు శరీరంలోని అదనపు ద్రవాలను మరియు సోడియంను సరిగ్గా బయటకు పంపలేకపోయినప్పుడు, ఈ ద్రవాలు కణజాలాలలో పేరుకుపోయి వాపుకు దారితీస్తాయి. దీనిని 'ఎడెమా' అంటారు. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో లేదా ఎక్కువ సేపు నిలబడిన తర్వాత ఈ వాపు ఎక్కువగా కనిపించవచ్చు. సాక్సులు తీసినప్పుడు చర్మంపై ముద్రలు స్పష్టంగా, లోతుగా పడటం కూడా ఒక గమనించదగ్గ అంశం. గుండె లేదా కాలేయ సమస్యల వల్ల కూడా వాపు రావచ్చు, కానీ కిడ్నీ సమస్యల వల్ల వచ్చే వాపు సాధారణంగా కళ్ల చుట్టూ కూడా మొదలవుతుంది.

### చర్మం పొడిగా లేకున్నా కాళ్లలో దురద (యురేమిక్ ప్రురిటస్)

కిడ్నీల పనితీరు తగ్గినప్పుడు, రక్తంలో వ్యర్థ పదార్థాలైన యూరియా వంటివి పేరుకుపోతాయి. ఈ వ్యర్థాలు చర్మం కింద చేరి తీవ్రమైన దురదను కలిగిస్తాయి. దీనిని 'యురేమిక్ ప్రురిటస్' అంటారు. చర్మం పైకి పొడిగా కనిపించకపోయినా, ముఖ్యంగా కాళ్లు, వీపు భాగాలలో ఈ దురద ఎక్కువగా ఉంటుంది. సాధారణ చర్మ సమస్యలకు వాడే మందులతో ఈ దురద తగ్గకపోవచ్చు. ఇది మూత్రపిండాల వ్యాధి ముదిరిన దశలో ఎక్కువగా కనిపించినప్పటికీ, కొన్నిసార్లు ప్రాథమిక దశలోనే సూచనగా ఉంటుంది.

### నిద్రలో పిక్కలు పట్టేయడం (కండరాల తిమ్మిర్లు)

రాత్రిపూట నిద్రలో అకస్మాత్తుగా కాళ్లు, ముఖ్యంగా పిక్కలు పట్టేయడం లేదా కండరాలు బిగదీసుకుపోవడం వంటివి చాలామంది అనుభవించేదే. అయితే, ఇది తరచుగా జరుగుతుంటే కిడ్నీ సమస్యలకు సంకేతం కావచ్చు. మూత్రపిండాలు శరీరంలోని ఎలక్ట్రోలైట్స్ (సోడియం, పొటాషియం, కాల్షియం, ఫాస్ఫరస్) సమతుల్యతను కాపాడతాయి. కిడ్నీల పనితీరు దెబ్బతిన్నప్పుడు ఈ సమతుల్యత లోపించి, కండరాల పనితీరుపై ప్రభావం చూపుతుంది. ద్రవాల అసమతుల్యత మరియు నరాల దెబ్బతినడం కూడా దీనికి కారణం కావచ్చు.

### పాదాలు, వేళ్ల రంగులో మార్పులు

ఎలాంటి గాయం తగలకుండానే పాదాలు లేదా కాలివేళ్ల చర్మం రంగు పాలిపోవడం, నీలంగా మారడం లేదా ముదురు రంగులోకి మారడం వంటివి కిడ్నీ సమస్యలకు ఒక సూచన కావచ్చు. మూత్రపిండాల వ్యాధి రక్తహీనతకు దారితీస్తుంది, దీనివల్ల చర్మం పాలిపోయినట్లు కనిపిస్తుంది. అలాగే, రక్త ప్రసరణ సరిగా లేకపోవడం వల్ల కూడా పాదాలు, వేళ్ల రంగులో మార్పులు రావచ్చు. కిడ్నీ సమస్యలు రక్త నాళాలను కూడా ప్రభావితం చేస్తాయి, ఇది రక్త ప్రసరణ సమస్యలకు దారితీస్తుంది. పాదాలలో తిమ్మిరి లేదా సూదులతో గుచ్చినట్లు అనిపించడం (పెరిఫెరల్ న్యూరోపతి) పాదాలలో ఎలాంటి స్పష్టమైన కారణం లేకుండా తరచుగా తిమ్మిరిగా ఉండటం,



సూదులతో గుచ్చినట్లు అనిపించడం, మంటలు లేదా స్పర్శ కోల్పోయినట్లు అనిపించడం వంటి లక్షణాలను 'పెరిఫెరల్ న్యూరోపతి' అంటారు. మధుమేహం దీనికి ప్రధాన కారణమైనప్పటికీ, దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధి కూడా నరాలను దెబ్బతీస్తుంది. రక్తంలో అధిక స్థాయిలో ఉన్న వ్యర్థ పదార్థాలు నరాల పనితీరును దెబ్బతీసి ఈ లక్షణాలకు కారణమవుతాయి. ఇది సాధారణంగా పాదాలు మరియు చేతులలో మొదలవుతుంది. పైన చెప్పిన లక్షణాలు మీలో ఎవరికైనా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించి తగిన పరీక్షలు చేయించుకోవడం చాలా ముఖ్యం. ప్రాథమిక దశలోనే సమస్యను గుర్తిస్తే, కిడ్నీలు మరింత దెబ్బతినకుండా నివారించడానికి, జీవనశైలి మార్పులు మరియు సరైన చికిత్స ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. మూత్రపిండాల ఆరోగ్యం మొత్తం శరీర ఆరోగ్యానికి చాలా అవసరం, కాబట్టి ఏ చిన్న లక్షణాన్నీ నిర్లక్ష్యం చేయవద్దు. **NOTE: ఇంటర్నెట్‌లో సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు ప్రజాప్రశ్న పత్రిక బాధ్యత వహించదు)**

# సెయింట్ ఆన్స్ పాఠశాలకు పూర్తి స్థాయి అనుమతులు లేవు

- స్కూల్ సీజ్ పేరుతో విద్యాశాఖ అధికారుల నాటకం
- లంచాల తో కోట్లు గడిస్తున్న ఎంఈఓ డీఈవోలు
- విద్యాశాఖ అధికారుల అవినీతిపై ఏసీబీ దాడులు చేస్తే తిమింగలాలు దొరకడం ఖాయం
- పారిశ్రామిక వాడలో ఎన్ఓసీ లేకుండానే సెయింట్ ఆన్స్ పాఠశాల నిర్వహణ
- ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు విచ్చలవిడి అక్రమ అనుమతులు ఇస్తున్న ఎంఈఓ, డిఇఓ లను సస్పెండ్ చేయాలి
- స్థానిక ఎమ్మెల్యే అనుమతులు లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల పై
- విచ్చలవిడి అనుమతులు మంజూరు చేస్తున్న విద్యాశాఖ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలి: సత్య ప్రసాద్



హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) ఈసీఐఎల్, కుషాయిగూడలో సెయింట్ ఆన్స్ పాఠశాల పూర్తి స్థాయి విద్యాశాఖ అనుమతులు లేకుండా కేవలం ఓపెనింగ్ పర్మిషన్ తో నడుస్తూ, పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేయాలంటే ఎన్ఓసీ తో పాటు ఇతరత్రా పత్రాలు విద్యాశాఖ అధికారులకు ఇవ్వాలి కానీ సెయింట్ ఆన్స్ పాఠశాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులను మోసం చేసింది, పాఠశాల ఎదుట ఓ రాజకీయ పార్టీ స్థానిక ఎమ్మెల్యే, కార్పొరేటర్లు కలిసి సెయింట్ అన్నీస్ బదులుగా సెయింట్ ఆన్స్ పేరుతో పాఠశాల నిర్వహణ జరుగుందని ధర్నా నిర్వహించారని, అఖిల భారత యువజన సమాఖ్య(ఏఐవైఎఫ్) మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ తెలిపారు.సెయింట్ ఆన్స్ పాఠశాల ఆగడాలపై గతంలోనే పాఠశాల ఎదుట తాము ధర్నా చేసి, విద్యాశాఖకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా కార్యదర్శి టి.సత్య ప్రసాద్ మాట్లాడుతూ సెయింట్ ఆన్స్ పాఠశాల పేరులో అధికారిక పేరు తప్పు ఉందని ఎమ్మెల్యే, కార్పొరేటర్లు ధర్నా చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఉప్పల్ నియోజకవర్గ వ్యాప్తంగా అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు నిత్యం విద్యార్థులను వారి తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఘటనలు జరుగుతున్నాయన్నారు. వాటిన్నంటికి ఎమ్మెల్యే వెళ్లి ధర్నాలు చేయగలరా అని వారు ప్రశ్నించారు. ఏఐవైఎఫ్ నేతగా తాము ప్రజాప్రతినిధికి ఒక ప్రశ్న వేస్తున్నామని, మీరు పాఠశాల ముందు కాకుండా, తప్పుడు పత్రాలు సమర్పించిన పాఠశాల వాటిని నిర్దిష్టంగా పరిశీలన చేయకుండా, అనుమతులు మంజూరు చేసిన విద్యాశాఖ అధికారుల వద్ద ధర్నా చేసి, ఆయా తప్పులు చేసిన అధికారులను సస్పెండ్ చేయమని డిమాండ్ చేస్తే బాగుండు కదా అని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. అధికారులే లంచాలు తీసుకొని అక్రమంగా అనుమతులు ఇస్తుంటే వాళ్లపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఎందుకు వెనకడుగు వేస్తుందని మరి ఎమ్మెల్యే అధికారులపై చర్యలు తీసుకోవడానికి ధర్నా చేసే దమ్ము ధైర్యం ఉందా అని ప్రశ్నించారు. వాస్తవానికి కాప్రా మండలంలో 2025 విద్యా సంవత్సరంకు అనేక ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు ఏర్పడ్డాయని, ఏ ఒక్క పాఠశాల కూడా విద్యాశాఖ నియమ నిబంధనలు పాటించలేదని, విద్యాశాఖ అధికారులు భారీగా లంచాలు తీసుకొని విచ్చలవిడిగా ఓపెనింగ్ పర్మిషన్ లు ఇస్తున్నారని వారు ధ్వజమెత్తారు. కాప్రా మండల విద్యాశాఖాధికారి, మేడ్చల్ జిల్లా విద్యాశాకాధికారి మామూళ్ల మత్తులో మునిగారని, పూర్తి స్థాయి తనికీలు చేయకుండా తమ కార్యాలయాల నుండే అనుమతులు ఇస్తున్నారని విమర్శించారు.కాబట్టి విచ్చలవిడి అనుమతులు మంజూరు చేసిన మండల, జిల్లా విద్యాశాకాదికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ గా డిమాండ్ చేస్తున్నామన్నారు.

### సీజ్ అర్థమేంటో విద్యాశాఖ అధికారులు స్పష్టం చేయాలి

సెయింట్ అన్నీస్ పాఠశాలను మేడ్చల్ జిల్లా విద్యాశాకాధి



ఆదేశాల మేరకు కాప్రా మండల విద్యాశాఖ అధికారి స్వయంగా సీజ్ చేసిన సంగతి విధితమే, సీజ్ అంటే ఏమిటో సమాజానికి అర్థం అయ్యేలా స్పష్టం చేయాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. సదరు పాఠశాల రెండు గేట్లను గాను ఒక గేట్ కు తాళం వేసి, మరో గేట్ కు తాళం వేయలేదు. అంటే తాళం వేయని మరో గేట్ కేంద్రంగా పొద్దున్న నుండి ఇప్పటి వరకు అన్ని కార్యకలాపాలు జరుగుతుందన్నారు. ఇలా సీజ్ పేరుతో కూడా విద్యాశాఖ అధికారులు లంచాలు తీసుకోవడం జరిగిందా.? అని ప్రశ్నించారు. జీ ఓ. నెం.1 విద్యాశాఖ నిబంధనల ప్రకారం ఉల్లంఘనకు గురైన పాఠశాలను సీజ్ చేస్తే ఆ పాఠశాలలో ఎటువంటి కార్యకలాపాలు జరగకూడదని నిబంధనలు చెబుతున్నా, అధికారులు చేసిన తప్పును సరిదిద్దుకోవడానికి మరల అక్రమ సీజ్ పేరిట మరో తెరవెనుక సినిమాకు ఆజ్యం పోశారని, దీనిని ఏఐవైఎఫ్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐవైఎఫ్ మేడ్చల్ జిల్లా ఉపాధ్యక్షుడు శేఖర్, సాయిలు, అక్షర్ పాల్గొన్నారు.

# కొత్తగా నిర్మించిన నిర్మాణానికి ఎస్ వి హై స్కూల్ కు అనుమతులు ఉన్నాయా

- కిరాణా షాపుల్ని తలపిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలు -
- ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాలలో పుస్తకాలు అమ్మకాలు
- ఫిర్యాదు చేసిన పట్టించుకోని విద్యాశాఖ అధికారులు



**హైదరాబాద్( ప్రశ్న న్యూస్ )** రామంతపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ ఆంజనేయస్వామి గుడి ప్రక్కన కొత్తగా నిర్మించిన ఎస్ వి హై స్కూల్ కు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? ప్రభుత్వం నియమ నిబంధనల ప్రకారం స్కూల్ ప్రక్కన అదే పేరుతో పాఠశాలను ఏర్పాటు చేసిన ప్రభుత్వ అనుమతులు తీసుకోవాలని విద్యాశాఖ అధికారులు పదేపదే తెలుపుతున్న కొంతమంది ఉపాధ్యాయులు ప్రభుత్వం అనుమతి లేకుండా ఒక్క పర్మిషన్ కాపీ తో ప్రక్కన ఆ పాఠశాల పేరుతో వేరొక పాఠశాల ను ఏర్పాటు చేస్తున్నారు.కొత్తగా నిర్మించిన ఈ పాఠశాలకు అనుమతులు ఉన్నాయా లేవా ఉప్పల్ ఎంఈఓ , డీఈఓ లకు తెలియాలి, అనుమతి లేకుండా పాఠశాలను ఏర్పాటు చేస్తే ఎలాంటి చర్యలు తీసుకుంటారో విద్యాశాఖ అధికారులకే తెలియాలి మరి? ప్రైవేట్ పాఠశాలలో కిరాణా షాపులను తలపిస్తున్న విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాలలో పుస్తకాలు అమ్మ వద్దని విద్యాశాఖ అధికారులు తెలిపిన వారి మాటలను కూడా లెక్కచేయకుండా ఎమ్మార్పీ రేట్లకే పుస్తకాలను అమ్ముతున్నారని బయట పుస్తకాలను తల్లితండ్రులు తీసుకుంటే ఆ పుస్తకాలను పాఠశాలలో అనుమతించడం లేదని, ఫీజుల నియంత్రణ ఎక్కడ కూడా లేదని ఇష్టానుసారంగా ఫీజులను ప్రవేట్ పాఠశాల యజమాన్యం పెంచుకుంటూ పోతున్నారని ప్రభుత్వము ఫీజుల నియంత్రణ కూడా చేయలేకపోతే మధ్యతరగతి ప్రజలు చదువు చెప్పాలన్నా కూడా భారంగా మారుతుందని ప్రభుత్వ పాఠశాలలో పిల్లల్ని చేరిపిద్దాం అంటే అడ్మిషన్లు లేవని తెలుపుతున్నారని సామాన్య మధ్యతరగతి



ప్రజలు హైదరాబాదులో కిరాయిడ్లలో ఉంటూ, ఫీజులను చెల్లించాలంటే భారంగా మారుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫీజుల నియంత్రణ పై కమిటీని ఏర్పాటు చేయాలని, ప్రభుత్వమే ప్రైవేటు పాఠశాలలో ఫీజులను నిర్ణయించాలని, విద్యను నేర్పే ఉపాధ్యాయులే విద్యను కాంపిటీషన్ల తో అమ్ముకుంటుంటే మధ్యతరగతి ప్రజలు ఏమి చేయాలో తెలియక సతమతమవుతున్నామని ప్రవేట్ పాఠశాలల ఫీజుల దోపిడీ పై ప్రభుత్వము కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ అనుమతులకు విరుద్ధంగా పాఠశాలలో ఎలాంటి వ్యాపారం చేసిన ఆ పాఠశాల పై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్ చేస్తున్నారు.

# బోయినిపల్లిలో రైతు భరోసా సంబరాలు ఘనంగా

వేములవాడ,(ప్రశ్న న్యూస్) బోయినిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. టపాసులు కాల్చి స్వీట్లు పంచుతూ హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.కేవలం తొమ్మిది రోజుల్లో రూ.9,000 కోట్ల నిధులను రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాల్లో జమ చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీకి కట్టుబడి ఉందని నేతలు తెలిపారు. ఒక్క ఎకరాకు రూ.6,000 చొప్పున రైతులకు నేరుగా ఆర్థిక సాయం అందించడమంటే కాంగ్రెస్ పాలన రైతు సంక్షేమం పట్ల ఎంత కట్టుబాటుతో ఉందో చాటిచెప్పిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎంస్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కూస రవీందర్,సెస్ డైరెక్టర్ కొట్టేపల్లి సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బీమ్ రెడ్డి మహేశ్వర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,



మాజీ జెడ్పిటిసి సభ్యులు పులి లక్ష్మీపతి గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎండి బాబు, మెరుపుల మహేష్,బాలగోని వెంకటేష్, జిల్లా కాంగ్రెస్ నేతలు ఏనుగుల కనకయ్య, జంగం అంజయ్య, కట్ట లచ్చయ్య, మండల కాంగ్రెస్ నాయకులు పిట్టల రమేష్,ల్యాగల దేవయ్య,ఎమిరెడ్డి సురేందర్ రెడ్డి, వంగపల్లి సత్యనారాయణ రెడ్డి, నాగుల వంశీ, మొండయ్య, జాగిరి వెంకటేష్, రఫిక్, నజీర్, ఎండి మమ్మద్, కొలుపుల ప్రవీణ్, పెండ్యాల శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి, నక్క శ్రీకాంత్, దూస జనార్ధన్, కట్ట బాబు, కొత్తూరి మహేందర్, అంజిరెడ్డి, బోయిని మల్లేశం, కొప్పుల నాగేష్, ప్రశాంత్, పెంతాల మహేందర్



తదితరులు పాల్గొన్నారు.

# బోయినిపల్లి మండలాభివృద్ధిలో జర్నలిస్టులు భాగస్వామ్యం కావాలి

- బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ : బోయిని ఎల్లేష్ యాదవ్
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఘన సన్మానం



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఏర్పడిన ప్రెస్ క్లబ్ (ఐజేయు అనుబంధం) సభ్యులకు బోయినిపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయినీ ఎల్లేష్ యాదవ్ పాలకవర్గ సభ్యులతో కలిసి మంగళవారం ఘనంగా సన్మానించారు.జర్నలిస్టులకు శాలువాలతో సత్కారం చేసి, మిఠాయిలు తినిపించి సన్మానించిన సంఘటన విశేషంగా ఆకట్టుకుంది. స్థానిక పాత్రికేయుల కృషిని ప్రశంసిస్తూ చైర్మన్ ఎల్లేష్ యాదవ్ మాట్లాడుతూ "మీడియా అంటే నాలుగో స్థంభం. నిజాలను ప్రజల ముందుకు తెచ్చే మీ పాత్ర గొప్పది. బోయినిపల్లి మండల అభివృద్ధిలో జర్నలిస్టులు భాగస్వాములుగా ఉండాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి మీ సూచనలు ఎంతో అవసరం. ఎల్లప్పుడూ మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను," అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,డైరెక్టర్లు గుడి రాజశేఖర్ రెడ్డి, ఎండి బాబు, హరికృష్ణ, బాలగోని వెంకటేష్, అజయ్, మహేష్,ప్రదీప్, సతీష్, కార్యాలయ కార్యదర్శి రమణ, తదితర సిబ్బంది,ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# అనుమతులు నిల్..
# అక్రమ నిర్మాణాలు ఫుల్

- జీహెచ్ఎంసీ అధికారుల అవినీతి తీరుపై స్థానికుల మండిపాటు
- మల్కాజిగిరి సర్కిల్ లో యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు

ఇక్కడి నిర్మాణాలకు అధికారులు, ప్రజాప్రతినిధుల అండదండలు.?

- అక్రమ నిర్మాణాలకు పూర్తిగా సహకరిస్తున్న ఏసీబీ బాల శ్రీనివాస్ డిసి రాజు





**మల్కాజిగిరి(ప్రశ్న న్యూస్)** మల్కాజిగిరి సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు అడ్డుఅదుపు లేకుండా పోతుంది. ఏలాంటి అనుమతులు లేకుండానే బహుళ అంతస్తుల భవనాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నా టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం ప్రేక్షకపాత్ర వహిస్తున్నారని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మౌలాలీ ఆర్టీసీ కాలనీ సమీపంలోని సప్తగిరి కాలనీ, నేరేడ్‌మెట్, మల్కాజిగిరి, గౌతమ్‌నగర్, వినాయక్‌నగర్, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ల పరిధిలోని పలు కాలనీల్లో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వక్ఫ్ బోర్డు స్థలాల్లో ఏలాంటి అనుమతులు లేకుండా చేపడుతున్న బహుళ అంతస్తుల నిర్మాణాలకు సూత్రదారులేవరు.? టౌన్ ప్లానింగ్ అధికారుల వాటా ఎంత.? అమ్ముడుపోవడం వల్లనే చర్యలు తీసుకోవడం లేదా.? ప్రధాన రహదారి పక్కనే నిబంధనలకు విరుద్ధంగా వెలుస్తున్న నిర్మాణాలకు స్థానిక ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తూ ప్రోత్సహిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. మల్కాజిగిరి చౌరస్తాలోని ఓ ప్రైవేటు కళాశాల పక్కనే తీసుకున్న అనుమతులకు చేపడుతున్న నిర్మాణానికి





ఏలాంటి పోంతన లేకుండానే నిర్మాణం పూర్తికవస్తున్న అధికారుల లో చర్యలు తీసుకోవాలన్న ఉద్యోగ బాధ్యత లేకపోవటం పలు అనుమానాలకు తావిస్తోంది. భారీగా లంచాలు తీసుకోవడం వల్లనే అసలు చర్యలు తీసుకోవడం లేదని కూల్చివేతలు చేయడం లేదని స్థానికుల మండిపడుతున్నారు. మిర్జాల్ గూడ నుంచి మల్కాజిగిరి వైపు ప్రధాన రహదారి పక్కనే సెల్లార్ తో పాటు చేపడుతున్న బహుళ అంతస్తుల భవనం అధికారులకు కనిపించడం లేదా.? ఇక్కడి సమీపంలోనే ఆదనపు అంతస్తులతో వెలుస్తున్న భవన పరిస్థితేమిటో అధికారులకే తెలియాల్సి ఉందని పలువురు ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణాలకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధుల అండదండలు పుష్కలంగా ఉండటం వల్లే ఇవి నిరాటంకంగా కొనసాగుతున్నాయనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. అక్రమ నిర్మాణాలపై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే, సరైన సిబ్బంది లేకపోవడంతో నియంత్రించ లేక పోతున్నామని సాకులు చెబుతున్నారని మరి సిబ్బంది లేనిది లంచాలు ఎలా తీసుకుంటున్నారని ఎలా నోటీసులు ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. కేవలం నోటీసులు జారీ చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. ప్రధాన రహదారులకు సమీపంలోనే అక్రమ కట్టడాలు వెలుస్తున్నా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం, సిబ్బంది చేతివాటం ప్రదర్శించడం,



స్థానిక ప్రజాప్రతినిధులు అండగా నిలబడి 'అన్నీ తామై చూసుకుంటాం' అంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న



సంఘటనలు సర్కిల్ పరిధిలో చోటుచేసుకుంటున్నాయనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ విషయంపై ఉన్నతాధికారులు కూడా దృష్టి సారించకపోవడం గమనార్హం. ఉన్నత అధికారుల నిర్లక్ష్యంతోనే జిహెచ్ఎంసి నష్టాల పాలు అవుతుందని భ్రష్టు పట్టిపోతుందని జోనల్ కమిషనర్లు పూర్తిగా విఫలం చెందారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలపై జీహెచ్ఎంసీ ఎప్పుడు సీరియస్ చర్యలు తీసుకుంటుందో వేచి చూడాలి.

# డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థుల్లో అవగాహన పెంపు

- కొదురుపాక,నర్సింగాపూర్ గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమాలు





బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) డ్రగ్స్ నిర్మూలన వారోత్సవాల సందర్భంగా బోయినిపల్లి మండలంలోని కొదురుపాక, నర్సింగాపూర్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలలను బోయినిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్ నేతృత్వంలో నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు డ్రగ్స్ దుష్పరిణామాలపై క్లాసులు నిర్వహించి ,మానసిక, శారీరక ఆరోగ్యాన్ని దెబ్బతీసే మత్తుపదార్థాల నుంచి దూరంగా ఉండాల్సిన అవసరాన్ని పాఠశాల విద్యార్థులకు వివరించారు. అలాగే డ్రగ్స్ నిర్మూలన అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ఉత్తమంగా రాసిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. యువతలో చైతన్యం రేపే దిశగా ఈ కార్యక్రమం దోహదపడింది. అదనంగా, బోయినిపల్లి మండల కేంద్రంలోని ముఖ్య కూడళ్లలో డ్రగ్స్ వ్యతిరేక పోస్టర్లు అతికించి ప్రజల్లో మత్తుపదార్థాలపై అవగాహన పెంపుకు చర్యలు తీసుకున్నారు. యువత తమ జీవితాలను డ్రగ్స్ బారిన పడకుండా కాపాడుకోవాలని, సామాజిక బాధ్యతతో ముందడుగు వేయాలని ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ స్పష్టం చేశారు.

# మాదక ద్రవ్యాల వాడకం-సమాజానికి నష్టం

- వేములవాడ రూరల్ ఎస్సై : అంజయ్య
- డ్రగ్స్‌పై అవగాహన - విద్యార్థులచే నినాదాలు, క్లాపింగ్ వ్యాయామం



వేములవాడ(ప్రశ్న న్యూస్) మాదక ద్రవ్యాల దుర్వినియోగం,అక్రమ రవాణాపై అవగాహన కల్పించేందుకు 'అవగాహన వారోత్సవాలలో భాగంగా వేములవాడ రూరల్ మండలంలోని చెక్కపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో డ్రగ్స్ పై నినాదాల (స్లోగన్) వ్రాత పరీక్ష నిర్వహించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా 'క్లాపింగ్ వ్యాయామం' చేయించారు.ఈ సందర్భంగా రూరల్ ఎస్ఐ అంజయ్య మాట్లాడుతూ, "మాదక ద్రవ్యాల వాడకం, అక్రమ రవాణా వల్ల సమాజానికి తీవ్ర నష్టమవుతుంది. విద్యార్థులు చిన్ననాటి నుంచే అవగాహన పెంచుకోవాలి. తెలియని వ్యక్తులు ఇచ్చే పదార్థాలు, చాక్లెట్లు తీసుకోవద్దు. అనుమానాస్పద వ్యక్తులు గానీ, సమాచారం గానీ ఉంటే వెంటనే 1908 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలి," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి కిషన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సెంట్ అన్స్ స్కూల్ వద్ద
# ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ధర్నా

- సెంట్ అన్స్ స్కూల్ సీజ్ ను చేసిన ఎంఇఓ బాపిరెడ్డి
- లంచాలతో అక్రమంగా అనుమతులు ఇస్తున్న విద్యాశాఖ అధికారులు

కాప్రా ( ప్రశ్నన్యూస్) అనుమతులు లేకుండా స్కూల్ నడుపుతున్న సెంట్ ఆన్స్ స్కూల్ వద్ద ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ధర్నా నిర్వహించారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న స్కూల్ నీ వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నా నిర్వహించారు. ఎట్టకేలకు సెంట్ ఆన్స్ స్కూల్ ను మంగళవారం కాప్రా ఎంఈఓ బాపిరెడ్డి సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ శాసనసభ్యులు లక్ష్మారెడ్డి తో పాటు కార్పొరేటర్లు స్కూలు ఎదుట సుమారు రెండు గంటల ధర్నా చేపట్టారు. పోలీసుల జోక్యంతో స్కూల్ లో ఇరువర్గాల మధ్య




జరిగిన చర్చలతో తోపాటు జిల్లా విద్యాశాఖ అధికారి విజయకుమారితో ఫోన్ లో మాట్లాడి స్కూలు సీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో ఆందోళన విరమించారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉప్పల్ నియోజకవర్గం లో అనుమతులు లేని స్కూల్ ల వద్ద ధర్నాలు చేసి అన్నిటిపై చర్యలు తీసుకున్న విధంగా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. బిఆర్ఎస్



రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్ శిరీష సోమ శేఖర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి , ప్రభుదాస్ ,సాయి జెన్ శేఖర్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు విద్యార్థి సంఘం నాయకులు తదితరులు ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జగన్ ఎమెర్జెన్సీ మీటింగ్...

**కడప :** ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తోంది కూటమి. కేసులతో ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు ఆ పార్టీ నేతలు. అదే సమయంలో జగన్మోహన్ రెడ్డి సైతం కూటమిని టార్గెట్ చేస్తున్నారు. తాజాగా జగన్మోహన్ రెడ్డి పల్నాడు పర్యటనలో సింగయ్య అనే వైసిపి కార్యకర్త మృతి రాజకీయ రంగు పులుముకుంది. జగన్ ప్రయాణిస్తున్న వాహనం ఢీ కొట్టి సింగయ్య మృతి చెందాడని పోలీసులు నిర్ధారించారు. అందుకు సంబంధించి వీడియో ఒకటి బయటకు రావడంతో జగన్మోహన్ రెడ్డి పై కేసు నమోదు అయింది. ఆయనపై మోపిన సెక్షన్లు కూడా ఆందోళనకరంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో జగన్మోహన్ రెడ్డి ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. పార్టీ ముఖ్య నేతలతో జగన్మోహన్ రెడ్డి సమావేశం అయ్యారు. చాలా విషయాలపై చర్చించారు. ప్రస్తుతానికి అందుబాటులో ఉన్న నేతలతో చర్చలు జరిపారు. ఈనెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్య నేతలతో సమావేశం జరపాలని నిర్ణయించారు.పల్నాడు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేత విగ్రహ ఆవిష్కరణకు జగన్మోహన్ రెడ్డి హాజరయ్యారు. అయితే గతంలో జగన్మోహన్ రెడ్డి జిల్లాల పర్యటనల సందర్భంగా ఎదురైన పరిణామాల దృష్ట్యా కొన్ని ఆంక్షలు విధించారు ఏపీ పోలీసులు. కేవలం 11 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లాలని.. 100 మందితో విగ్రహ ఆవిష్కరణ జరుపుకోవాలని సూచించారు. కానీ జగన్మోహన్ రెడ్డి మాత్రం తాడేపల్లి నుంచి 50 వాహనాలతో కాన్వాయ్ గా వెళ్లారు. స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు భారీగా జన సమీకరణ చేశారు. ఈ తరుణంలోనే సింగయ్య మృతి చెందడం సంచలనంగా మారింది. అందుకు సంబంధించి వీడియోలు సైతం బయటకు వచ్చాయి. అయితే ఆ వీడియోలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో సృష్టించినవని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు అనుమానిస్తున్నారు. పోలీసులు మాత్రం కఠిన సెక్షన్లు నమోదు చేశారు. నాన్ బెయిలబుల్ కింద అరెస్టులు చేసేందుకు సిద్ధపడుతున్నారు. ఇది జీవిత ఖైదుకు సంబంధించిన సెక్షన్లు అని అనుమానాలు ఉన్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ నెల 25న రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ ముఖ్యులు తాడేపల్లి కార్యాలయానికి హాజరుకావాలని సమాచారం ఇచ్చారు.జగన్మోహన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కూటమి ప్రభుత్వం పాలు కదుపుతోందన్న వార్తలు వినిపిస్తున్నాయి.

# రైతులకు పండుగలా రైతు భరోసా

## - 9 రోజుల్లో రూ.9000 కోట్లు పంపిణీ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా "రైతు నేస్తం" వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు భరోసా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కేవలం 9 రోజుల్లోనే రాష్ట్రవ్యాప్తంగా రూ.9000 కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేయడం రైతులకు పండుగ వాతావరణాన్ని సృష్టించింది. ఈ కార్యక్రమాన్ని బోయినిపల్లి మండలంలోని బోయినిపల్లి, విలాసాగర్, కొదురుపాక రైతు వేదికల వద్ద మండల వ్యవసాయ అధికారి ప్రణీత ఆధ్వర్యంలో ప్రత్యక్ష ప్రసారంగా రైతులకు చూపించారు. బోయినిపల్లి మండలంలో రైతు భరోసా క్రింద 10,528 మంది రైతులకు రూ.12.41 కోట్లు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రైతులు తమ ఆనందాన్ని వ్యక్తపరుచుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్, సెస్ డైరెక్టర్



కొట్టేపల్లి సుధాకర్, నర్సింగాపూర్ ప్యాక్స్ చైర్మన్ ముదిగంటి సురేందర్ రెడ్డి,మండల వ్యవసాయ అధికారి ప్రణీత, కాంగ్రెస్ పార్టీ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు భీంరెడ్డి మహేశ్వర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ జడ్పీటీసీ పులి లక్ష్మీపతి,ఏఈఓలు శ్రీదేవి, రవళి,రజిత,ఆయా గ్రామాల నుండి



భారీ సంఖ్యలో రైతులు పాల్గొని, ప్రభుత్వ రైతు నేస్తం పథకాన్ని కొనియాడారు.

## రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో ఆధునిక గోశాల నిర్మాణం అవసరం

**- సీఎం రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వినతి**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి దేవస్థానం పరిధిలో ఆధునిక గోశాల నిర్మించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రభుత్వ విప్,వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కోరారు.మంగళవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన కలసి, ఈ విషయంలో వినతిపత్రం అందజేశారు. వారి వెంట ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు. వేములవాడ రూరల్ మండలం మర్రిపెల్లి గ్రామంలో గోశాల నిర్మాణానికి తగిన 40 ఎకరాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ ఇప్పటికే గుర్తించారని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. గోశాల నిర్మాణానికి అవసరమైన నిధులు విడుదల చేయాలని, తగిన వైద్య సిబ్బందిని నియమించాలని కోరారు. ఈ గోశాల నిర్మితమైతే గోశాలలోని కోడెల అవసరాలను తీరుస్తూ, దేవస్థానానికి వచ్చే గోవులను సంరక్షించడంలో కీలకంగా నిలవనుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి.

## ఆంగ్ల భాషలో ప్రావీణ్యం కోసం విద్యార్ధులకు ఆంగ్ల డిక్షనరీలు పంపిణీ

**- లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన క్లబ్ అధ్యక్షులు : మానువాడ శంకర్ సౌజన్యంతో... పంపిణీ**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ అర్బన్ మండలంలోని చీర్లవంచ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో ఐదవ,ఆరవ తరగతి విద్యార్థులకు "లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ గోల్డెన్ శాతవాహన ఆధ్వర్యంలో క్లబ్" అధ్యక్షుడు మానవాడ శంకర్ తన సొంత ఖర్చులతో ఇంగ్లీష్ గ్రామర్ డిక్షనరీలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంఈఓ బన్నాజీ మాట్లాడుతూ, "ఇంగ్లీష్ భాష నేర్చుకోవడం ద్వారా విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు. ప్రపంచంలో పోటీపడాలంటే ఇంగ్లీష్ అవసరం" అని పేర్కొన్నారు. కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లేశం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల హెడ్ మాస్టర్ రవీందర్ రెడ్డి,ఎస్సీ కాలనీ పాఠశాల హెడ్ మాస్టర్, మాజీ సర్పంచ్ రంగు రాములు, మాజీ ఎంపీటీసీ వనపర్తి దేవరాజ్, ఆర్ అండ్ ఆర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు అవధూత మహేందర్, ఉపాధ్యాయులు పీటీ శ్రీనివాస్, వినయ్, ఇతర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆధ్యగోలి ఫౌండేషన్ చైర్మన్ గోలి మోహన్ సౌజన్యంతో ఉచిత స్కూల్ బ్యాగులు పంపిణీ

**- ఫౌండేషన్ సభ్యులు : గోలి దేవయ్య**



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండలం, చింతకుంట గ్రామంలో ఆధ్యగోలి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 300 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. డాక్టర్ గోలి మోహన్ ఆర్థిక సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించగా, ఫౌండేషన్ సభ్యుడు గోలి దేవయ్య ప్రభుత్వ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి ప్రమాణాలు కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు డాక్టర్ గోలి మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## మేడ్చల్ డిపోలో ప్రగతి చక్రం పురస్కారాలు



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) మేడ్చల్ డిపోలో అట్ట హాసంగా 20-06-2025 ప్రగతి చక్రం పురాష్కారాలునిర్వహించారు. మే " నెలలో అత్యధిక ఇన్సెంటివ్ సాధించిన కండక్టర్లకు మరియు అత్యధిక ఇంధన పొదుపు చేసిన డ్రైవర్లకు, బ్రేక్ డౌన్ లేకుండా బస్సులను మెయింటనేన్స్ చేసిన మెకానిక్ మరియు శ్రామికలను డిపో మేనేజర్ శ్రీ.ఎ.సుధాకర్ శాలువా కప్పి మరియు ప్రసంశా పత్రాలతో సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మేడ్చల్ డిపో అసిస్టెంట్ మేనేజర్ శ్రీ.జి.రామారావు. అసిస్టెంట్ ఇంజనీరు వి.స్నేహలత డి.యం. ఆఫీస్ సూపరింటెడెంట్ శ్రీ.పి.ఎస్.ఎన్ రావు.కూకట్పల్లి డివిజన్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ శ్రీ.వి .హనుమంత్. మరియు డిపో సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీసీ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ తో 16 మంది విద్యార్థులకు అస్వస్థత





శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) శ్రీకాళహస్తి పట్టణంలోని స్వర్ణముఖి నది ఒడ్డున ఉన్న బీసీ హాస్టల్ లో మంగళవారం ఉదయం 16 మంది విద్యార్థులకు ఫుడ్ పాయిజన్ అయింది. అది గమనించిన హాస్టల్ సిబ్బంది వారిని హుటాహుటిన శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. దీనిపై విద్యార్థుల కథనం మేరకు స్కూల్స్ వాపనైనప్పటినుంచి గత కొద్దిరోజులు మేము తింటున్న ఆహారం సరిగా లేదని వారు తెలిపారు. ఎక్కడైనా విద్యార్థులకు సరైన భోజనం అందించాలని విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు . దీనిపై ఉన్నతాధికారులు విచారణ జరిపి ఇకనైన ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## స్వర్ణ శ్రీకాళహస్తికి తొలి అడుగు



శ్రీకాళహస్తి(ప్రశ్న న్యూస్) బొజ్జల సుధీర్ రెడ్డి. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి పాల్గొన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణ స్వపరిపాలన కార్యక్రమం లో స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ విన్నల్ రవి నియోజకవర్గ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీగా



## నియామక పత్రాన్ని అందుకున్న మల్లాడి రాంరెడ్డి

ములుగు(ప్రశ్న న్యూస్)ములుగు హైదరాబాద్ లో తెలంగాణ సెక్రటేరియట్ లో మంత్రి దనసరి అనసూయ సీతక్క మరియు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య సలహాదారులు వేం నరేందర్ రెడ్డి చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీగా నియామక పత్రాన్ని అందుకున్న మల్లాడి రాంరెడ్డి ఈ సందర్భంగా మల్లాడి రాంరెడ్డి మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కి రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ కి రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్

## అల్లీపూర్ గ్రామ ప్రజలు అందరు భగవత్ బంధువులు

**- రాయికల్ తహసీల్దార్ నాగార్జున**



జగిత్యాల జిల్లా(ప్రశ్న న్యూస్) జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ లో శ్రీ రాజరాజేశ్వరస్వామి గుడిలో మాస శివరాత్రి రుద్రాభిషేకంలో తహసీల్దార్ నాగార్జున పాల్గొన్నారు. ప్రతి మాసం జరుగు మాస శివరాత్రి రుద్రాభిషేకం పూజా, భజన కార్యక్రమంలో భాగంగా ఈ మాసం 4వ మాసం పూజా కార్యక్రములో రాయికల్ మండలం తహసీల్దార్, నాగార్జున పాల్గొని మహాదేవునికి పంచామృతములతో అభిషేకము చేసినారని తెలిపారు. భగవత్ కార్యక్రమంలో పాల్గొను వారు అందరూ భగవత్ బంధువులు అని, అల్లీపూర్ గ్రామములో ప్రజలు అందరు భగవత్ బంధువులు అని శివతత్వం భోదపడుట వలన మానవుడు చేడు లక్షణం తొలగి మంచి వైపు ప్రయాణం చేయుటకు ఆస్కారం యున్నది అని అల్లిపూర్ గ్రామ ప్రజలు అదృష్ట వంతులు అని, మాస శివరాత్రి రుద్రాభిషేకం పూజా చేయడం గొప్పవరం అని తెల్పినారు. ఇట్టి సందర్భముగా తహసీల్దార్ నాగార్జునను దేవాలయం చైర్మన్ నామని శేఖర్, పాక్స్ చైర్మన్ యాదవనేని రాజ లింగం సన్మానించారు..ప్రత్యేక ఆహ్వానితులు ఉప్పుమడుగు మాజీ సర్పంచ్ సాగి వినోద్ రావును హనుమాన్ భజన మండలి బృందం ఘనంగా సన్మాము చేసినారు. ఇట్టి కార్యక్రమంలో దేవాలయ ప్రధాన అర్చకులు అంగడి మఠం భువనేశ్వర్, గురులింగు మఠం వినయ్, విక్రమ్, సాయి, హనుమాన్ భజనమండలి అధ్యక్షులు చిట్యాల భూమయ్య, ప్రధాన కార్యదర్శి నామని లక్ష్మీ నర్సయ్య, మిట్టపల్లి ధామ్,వేముల వెంకటయ్య,అనుమల్ల మల్లేశం, ఎంబారి మల్లేశం, నారాయణ, పొలాస ప్రభాకర్, అశోక్, ఎండపల్లి శేఖర్, సాగి వేణురావు, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం అంటే రైతు ప్రభుత్వం

**ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్**



ములుగు (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం రైతుల ఖాతాల్లో రైతు భరోసా పథకం కింద నిధులు మంజూరు చేయడంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రి సీతక్క కి,వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ గ జిల్లా నాయకులు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల రూపాయలు 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు ఏఐసీసీ అధ్యక్షులు మల్లి కార్జున్ ఖర్గే కి సోనియాగాంధీ కి రాహుల్ గాంధీ కి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కి మంత్రి దనసరి అనసూయ సీతక్క కి మంత్రి వర్గానికి అందరికి ధన్యవాదాలు తెలుపుతూ పాలాభిషేకం చేయడం జరిగింది గతంలో ఎకరాకు పది వేల రూపాయలు ఇవ్వగా ఇప్పుడు మన ప్రభుత్వం ఎకరాకు 12 వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించాము 16వ తేదీన ఈ నిధుల విడుదల ప్రారంభించాం రేపటికి 100 శాతం వ్యవసాయ భూములకు భరోసా నిధుల విడుదల పూర్తి అవుతుంది అని తెలియచేశారు కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చిందంటే కచ్చితంగా అమలు చేస్తుందని మరొకసారి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు సీనియర్ నాయకులు యూత్ నాయకులు అనుబంధ సంఘాల నాయకులు మహిళ నాయకులు రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమాలు



నూగురు వెంకటాపురం (ప్రశ్న న్యూస్) ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని వెంకటాపురం మండల కేంద్రంలో నీ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల ఆధ్వర్యం లో రైతు భరోసా విజయోత్సవ కార్యక్రమం లో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలబి సేకం చేసి అంబేద్కర్ సెంటర్ లో బాణాసంచా కాల్చి న మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు రైతులు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైతులను ఉద్దేశించి ఈ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతులకు ఋణ మాపి చేసిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు అదేవింగా సకాలంలో రైతులకు రైతు భరోసా ఇచ్చారు అన్నా రు ఈ యొక్క కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



# ఓటీటీలోకి వచ్చేసిన
# 'పంచాయత్ సీజన్ 4'

ఓటీటీ ప్రేక్షకులకు ఈ వీకెండ్ ముందుగానే వచ్చింది. ఒకవైపు థియేటర్‌లలో కుబేరతో పాటు ఆమిర్ ఖాన్ సితారే జమీన్ పర్ సందడి చేస్తుంటే మరోవైపు ప్రేక్షకులను అలరించడానికి క్రేజీ వెబ్ సిరీస్ ఓటీటీలోకి వచ్చేసింది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో సూపర్ హిట్ అయిన పాపులర్ వెబ్ సిరీస్ పంచాయత్ నాలుగో సీజన్ వచ్చేసింది. ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ ప్రస్తుతం స్ట్రీమింగ్ అవుతుంది. ఈ సీజన్ కథ విషయానికి వస్తే.. ఈసారి ఫులేరా గ్రామంలో ఎన్నికల కోలాహలం మొదలైనట్లు తెలుస్తుంది. ప్రధాన్ జీ (రఘుబీర్ యాదవ్), భూషణ్ (దుర్గేష్ కుమార్) మధ్య తీవ్రమైన పోటీ జరగబోతున్నట్లు స్పష్టమవుతోంది.

గత సీజన్లలో అలరించిన జితేంద్ర కుమార్ (అభిషేక్), నీనా గుప్తా (మంజు దేవి), ఫైసల్ మాలిక్, చందన్ రాయ్ ఈ సీజన్‌లోనూ తమ పాత్రలను కొనసాగిస్తున్నారు.

## మహేష్ బాబుతో నటించేటుప్పుడు
# కాస్త గిల్ట్‌గా ఫీలయ్యానన్న త్రిష



దక్షిణాది చిత్ర పరిశ్రమలో స్టార్ హీరోయిన్ గా ఓ వెలుగు వెలుగుతున్న అందాల ముద్దుగుమ్మ త్రిష. దాదాపు రెండు దశాబ్దాలుగా తెలుగు, తమిళ భాషల్లో అనేక విజయవంతమైన చిత్రాల్లో నటించి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న ఈ భామ తెలుగులో నాగార్జున, బాలకృష్ణ, చిరంజీవి, మహేశ్‌బాబు, ఎన్టీఆర్ లాంటి స్టార్ హీరోలతో నటించి మెప్పించింది. అలానే తమిళంలో కూడా విజయ్, అజిత్, సూర్య, ధనుష్ వంటి స్టార్ లతో స్క్రీన్ షేర్ చేసుకుంది. తెలుగులో పెద్దగా అవకాశాలు లేకపోయే సరికి తమిళంలో ఎక్కువగా నటిస్తుంది. ఇటీవలే విడాముయార్చి, గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రాలతో హిట్స్ అందుకుంది. థగ్ లైఫ్ సినిమాతో పలకరించింది.. ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి జోడిగా విశ్వంభర చిత్రంలో నటిస్తుంది. అలాగే తెలుగు, తమిళం, మలయాళం భాషలలో వరుస సినిమాల్లో నటిస్తుంది. అయితే గతంలో ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఓ టాలీవుడ్ హీరో గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. మహేష్ బాబు సరసన అతడు, సైనికుడు చిత్రాల్లో నటించింది త్రిష. ఈ సినిమాల్లో త్రిష నటన, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకులకు మంచి ఇంపాక్ట్ కలిగించాయి. త్రిషకు మహేశ్‌బాబుతో పరిచయం సినిమాలలోకి రాకముందే ఏర్పడిందని చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ఇద్దరూ చెన్నైలో చదువు పూర్తిచేసిన సమయంలో మ్యూచువల్ ఫ్రెండ్స్ ద్వారా పరిచయమై స్నేహితులయ్యారట. ఇక రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న త్రిష ఆసక్తికర విషయాలు షేర్ చేసింది. "మహేష్ చాలా ప్రొఫెషనల్. ఉదయం 6 గంటలకు సెట్లో ఉంటారు. రాత్రి 10.30 వరకు షూటింగ్‌లోనే ఉంటారు. నాకేమో షూటింగ్ అయిపోగానే అలసటతో వెంటనే ఇంటికి వెళ్లిపోవాలనిపిస్తుంది. ఆయనను చూస్తే నేను తక్కువ పని చేస్తున్నట్టు గిల్టీగా ఫీలవుతాను. అంతగా డెడికేషన్ ఉన్న నటుడు అని పేర్కొంది. ఆయనతో పని చేసే అనుభవం ఒక పాఠం మాదిరిగానే ఉంటుందని త్రిష పేర్కొంది.

# అనుష్క దర్శనం ఇంకెప్పుడు



ఇంకో ఇరవై రోజుల కంటే తక్కువ వ్యవధిలో ఘాటీ విడుదల కానుంది. జూలై 11 రిలీజ్ లో ఎలాంటి మార్పు లేదని యువి క్రియేషన్స్ స్పష్టం చేస్తున్న నేపథ్యంలో అభిమానులు అలెర్ట్ అయిపోయారు. అయితే ఇటీవలే విడుదల చేసిన మొదటి లిరికల్ సాంగ్ లో అనుష్కను చూపించి చూపించకుండా కేవలం రెండు షాట్లకు పరిమితం చేయడం పట్ల ఫ్యాన్స్ అసంతృప్తిగా ఫీలవుతున్నారు. విక్రమ్ ప్రభుతో తన పెళ్లి జరుగుతున్న పాటగా ప్రొజెక్ట్ చేయడం వరకు బాగానే ఉంది. కానీ కనీసం క్లోజ్ అప్ లో ఒక్క పిక్ చూపించకపోవడం పట్ల ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అసలు ఎందుకిలా డిజైన్ చేశారనే అనుమానం కలుగుతోంది. టైం చాలా పరిమితంగా ఉండటంతో ఘాటీ ప్రమోషన్ల స్పీడ్ పెంచాలి. టైటిల్ రోల్ అనుష్కనే కాబట్టి మీడియా ముందుకు రావాల్సి ఉంటుంది. మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి టైంలో ఏదోలా మేనేజ్ చేశారు కానీ ఈసారి అదే రిపీట్ చేస్తారా అనే డౌట్ లేకపోలేదు. ఆ సినిమా రిలీజ్ టైంలో వీడియో బైట్స్ తప్ప అనుష్క తానుగా ఇంటర్వ్యూలు ఇవ్వడం, ఈవెంట్ కు రావడం లాంటివి చేయలేదు. ఇప్పుడు ఘాటీ విషయంలో కూడా ఇలాగే చేస్తుందా అంటే ఏమో ఇప్పుడే చెప్పలేం. దర్శకుడు క్రిష్, డాన్స్ మాస్టర్ సుందరం మాస్టర్ కనిపించినంత సేపు కూడా పాటలో అనుష్కని చూపించకపోవడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి. సరే ఇదంతా ఎలా ఉన్నా ఘాటీకి ప్రస్తుతానికి పెద్ద బజ్ లేదు. దాన్ని పెంచాలి. ఇప్పటికే పలు వాయిదాల వల్ల హైప్ తగ్గింది. అప్పుడెప్పుడో చిన్న టీజర్ తో ఆసక్తి పెంచారు కానీ తర్వాత సైలెంట్ అయ్యారు. గంజాయి వ్యాపారంతో మాఫియా డాన్ గా మారిన ఒక మహిళ బయోపిక్ గా రూపొందిన ఘాటీలో యాక్షన్ ఎలిమెంట్స్ చాలానే ఉన్నాయట.

## దిల్‌రాజు చెప్పిన
# ప్యాన్ ఇండియా పాఠం



పాతిక సంవత్సరాలకు పైగా సుదీర్ఘ అనుభవమున్న డిస్ట్రిబ్యూటర్, నిర్మాత దిల్ రాజు చెప్పే కొన్ని అనుభవాలు, పాఠాలు నిజంగా పాటించేలానే ఉంటాయి. జూలై 4 విడుదల కాబోతున్న నితిన్ తమ్ముడు ప్రమోషన్లలో భాగంగా ఆయన పంచుకుంటున్న కబుర్లు ఆలోచింపజేసేలా ఉన్నాయి. గేమ్ ఛేంజర్ ఒప్పుకున్న టైంలో శంకర్ లాంటి పెద్ద డైరెక్టర్ తో ఎలాంటి కండీషన్లు కాంట్రాక్టులో రాసుకోకపోవడం వల్ల ప్రొడ్యూసర్ తనే అయినప్పటికీ దిల్ రాజు ఎలాంటి నియంత్రణ చేయలేకపోయారు. ఫలితంగా బడ్జెట్ చేయి దాటి పోతున్నా ఏం చేయలేని నిస్సహాయతలో అలా చూస్తూ ఉండిపోయారు. దీని వల్ల గేమ్ ఛేంజర్ నిడివి ఏకంగా నాలుగు గంటలు దాటేయడంతో పాటు ఫలితం డిజాస్టర్ కావడం తీవ్ర నష్టాలు తీసుకొచ్చింది. అంతే కాదు ఆర్ఆర్ఆర్ తర్వాత రామ్ చరణ్ సినిమాగా వచ్చిన ఈ మూవీ ద్వారా మెగా పవర్ స్టార్ కు ఒక హిట్టు ఇవ్వలేదనే లోటు ఆయన్ని ఎమోషనల్ గా కూడా వెంటాడింది. ఇదంతా ఆయనే చెప్పుకొచ్చారు. ఇక్కడ నేర్చుకోవాల్సిన పాఠం ఏంటంటే ఎంత పెద్ద స్టార్ డైరెక్టర్ తో పని చేస్తున్నా సరే కొన్ని నిబంధనలు పెట్టుకోవడం చాలా అవసరం. పెట్టుబడి పెట్టే వాడిగా నిర్మాతకు ఆ హక్కు ఉంటుంది. కేవలం క్రేజ్ ఉచ్చులో పడి మౌనంగా ఉంటే చేతులు కాలడం తప్ప ఏం ఉండదు. నిజానికి ఇండియన్ 2నే దిల్ రాజు చేయాల్సింది. ఆ మేరకు ప్రాథమికంగా అంగీకారం కూడా చేసుకున్నారు. కానీ బడ్జెట్ ఇష్యూస్ వల్ల ఆయన తప్పుకోవడం, లైకా వాళ్ళు ఎంట్రీ ఇవ్వడం జరిగిపోయాయి. శంకర్ కు ఇచ్చిన అడ్వాన్స్ ని గేమ్ ఛేంజర్ కోసం వాడుకున్న దిల్ రాజు చరణ్ కు హిట్టివ్వడం ద్వారా రెండు లక్ష్యాలు నెరవేరుతాయనుకున్నారు.

## యేటర్ కన్నా నెట్ ఫ్లిక్స్‌లో
# బాగుంటుందా

ఒకపక్క థియేటర్, ఓటిటికి మధ్య గ్యాప్ తగ్గిపోవడం వల్ల జనాలు సినిమా హాళ్లకు రావడం



లేదని బయ్యర్లు మొత్తుకుంటూనే ఉన్నారు. పెద్దతెరపై చూసే అనుభూతికి ఏదీ సాటిరాకపోయినా కరోనా టైం నుంచి మారిపోయిన అలవాట్ల వల్ల ప్రేక్షకుల మైండ్ సెట్ కొత్తగా ఆలోచిస్తోంది. ఈ క్రమంలో ఆడియన్స్ ని మెప్పించడం పెద్ద సవాల్ గా మారిపోయింది. స్మార్ట్ స్క్రీన్లలో చూడొద్దని ముందు బిగ్ స్క్రీన్ ఎక్స్ పీరియన్స్ పొందండని హీరోలు దర్శక నిర్మాతలు క్రమం తప్పకుండా చెబుతూనే ఉంటారు. కానీ దానికి భిన్నంగా 8 వసంతాలు సినిమాటోగ్రాఫర్ విశ్వనాథ్ రెడ్డి స్టేట్ మెంట్ ఇవ్వడం ఆశ్చర్యపరుస్తోంది. థియేటర్ కంటే త్వరలోనే నెట్ ఫ్లిక్స్ లోకి వచ్చాక 8 వసంతాలు ఇంకా బాగా నచ్చుతుందని, ఇమేజ్ ప్రాసెసింగ్ లాంటివి మెరుగ్గా ఉంటాయని చెప్పడం చూసి సక్సెస్ మీట్ కొచ్చిన మీడియా షాక్ తింది. నేరుగా ఓటిటిలోనే చూడమని అర్థం వచ్చేలా చెప్పడం నిజంగా ఊహించనిది. ముందు థియేటర్ లో చూడండి, ఆ తర్వాత డిజిటల్ లో ఇంకా ఎంజాయ్ చేస్తారని చెప్పడం వేరు. కానీ ఇలా స్పష్టంగా డిఫరెన్స్ వివరిస్తే వెళ్లాలనుకున్న ఆ కొద్దిమంది ఆగిపోతారుగా. బహుశా విశ్వనాథ్ రెడ్డి ఏదైనా సింగల్ స్క్రీన్ లో చూసిన అనుభవంతో అలా మాట్లాడారేమో కానీ అర్థం అయితే నెగటివ్ గా వచ్చేసింది. అసలే ఇది సోషల్ మీడియా కాలం. పైగా 8 వసంతాలు ఎంత పొయెటిక్ గా ఉన్నా పాజిటివ్ రెస్పాన్స్ దక్కించుకోలేదు. చాలా చోట్ల ఆదివారం సైతం షోలు క్యాన్సిలయ్యాయని రిపోర్ట్స్ ఉన్నాయి. అలాంటప్పుడు చేసుకునే ప్రమోషన్ మరింత బలంగా ఉండాలి. అంతే తప్ప థియేటర్ కన్నా నెట్ ఫ్లిక్స్ లో బెటర్ గా ఉంటుందని చెప్పడం కాదు.

# విశ్వంభర పాటకు హీరోయిన్

విశ్వంభరలో బ్యాలన్స్ ఉన్న ఒకే ఒక్క ఐటెం సాంగ్ కు సమస్య తీరిందని లేటెస్ట్ అప్డేట్. ఏవేవో ఆప్షన్లు చూస్ చివరికి శాండల్



వుడ్ భామని లాక్ చేసుకున్నట్టు విశ్వసనీయ సమాచారం. తన పేరు నిష్విక నాయుడు. మనకు పరిచయం లేదు కానీ కన్నడ సినిమాలు ఫాలో అయ్యేవాళ్ళు గుర్తుపడతారు. బిచ్చగాడు శాండల్ వుడ్ రీమేక్ అమ్మ ఐ లవ్ యుతో 2018లో వచ్చిన నిష్విక ఇప్పటిదాకా తొమ్మిదికి పైగానే సినిమాలు చేసింది. గత ఏడాది శివరాజ్ కుమార్, ప్రభుదేవాల కరటక దమనకలో నటించింది. పుట్టి పెరిగింది, చదివింది అంతా బెంగళూరులోనే అయినా ఈ అమ్మాయి కుటుంబం మూలాలు తెలుగులోనే ఉన్నాయి. మరి పెద్దగా పాపులారిటీ లేని అమ్మాయిని ఎంచుకోవడం వెనుక దర్శకుడు వశిష్ఠ స్ట్రాటజీ ఏంటో అర్థం కావాలంటే సాంగ్ చూసే దాకా వెయిట్ చేయాలి. ఈ ఒక్క పాటను భీమ్స్ సిసిరోలియో కంపోజ్ చేస్తున్నాడు. ఇది కూడా అఫీషియల్ గా చెప్పలేదు. టీమ్ దాచిపెడితే లీకైపోయింది. అయినా సరే యువి క్రియేషన్స్ సమర్థిస్తూ, ఖండిస్తూ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఇప్పటికీ విపరీతమైన ఆలస్యానికి గురైన విశ్వంభర విడుదల వ్యవహారం త్వరలోనే కొలిక్కి రావోచ్చట. అమెజాన్ ప్రైమ్ కు ఓటిటి, జీ ఛానల్ కు శాటిలైట్ ఇచ్చారనే ప్రచారం జరుగుతోంది ఇంకా ఖరారుగా తెలియాల్సి ఉంది. జూలై రాదనే క్లారిటీ వచ్చేయడంతో విశ్వంభరకున్న నెక్స్ట్ ఆప్షన్ ఆగస్ట్. మొదటి రెండు వారాల్లో కింగ్ డమ్, వార్ 2, కూలీ ఉన్నాయి. చివరి వారంలో రవితేజ మాస్ జాతర ఉంది. వీటితో మెగా మూవీ తలపడటం డౌటే. మిస్ అయితే మళ్ళీ సెప్టెంబర్ కు వెళ్లాల్సి ఉంటుంది.

## దుబాయ్‌లో గ్రాండ్‌గా
# గామా అవార్డ్స్



గల్ఫ్ అకాడమీ మూవీ అవార్డ్స్(గామా)కు టాలీవుడ్‌లో స్పెషల్ క్రేజ్ ఉంది. దుబాయ్‌లో ఇప్పటికే నాలుగు ఎడిషన్లు అంగరంగ వైభవంగా జరిగాయి. తాజాగా 2025 గామా 5వ ఎడిషన్ వేడుక ఆగస్ట్ 30న దుబాయ్‌లోని షార్జా ఎక్స్‌పో సెంటర్‌లో గ్రాండ్‌గా జరగనుంది. దుబాయ్‌లో జరిగిన కెఇన్‌ఫ్రా ప్రాపర్టీస్ ప్రారంభోత్సవ సందర్భంగా గామా 5 ఎడిషన్‌కు సంబంధించిన థీమ్ సాంగ్‌ను లాంచ్ చేశారు. గీత రచయిత చంద్రబోస్ ఈ పాటకు అద్భుతమైన ఆకట్టుకునే సాహిత్యం అందించారు. రఘు కుంచె సాంగ్ కంపోజ్ చేయడంతో పాటు తానే స్వయంగా పాడిన తీరు అందరినీ అలరించింది. ఈ సంగీత ప్రదర్శనను యూఏఈ లోని తెలుగు ప్రముఖులు ప్రత్యక్షంగా వీక్షించారు. ఆగస్టు 30న టాలీవుడ్ అవార్డ్స్‌తో పాటు ఆగస్టు 29న ఎక్సలెన్స్ అవార్డ్స్ వేడుకను నిర్వహించేలా భారీ సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 'గామా అవార్డ్స్' చైర్మన్ త్రిమూర్తులు మాట్లాడుతూ, 'దుబాయ్‌లో జరిగే ఏకైక అతి పెద్ద వేడుక గామా అవార్డ్స్. గత నాలుగు ఎడిషన్లు ఘనంగా పూర్తి చేసుకున్నాం. ఆగస్ట్ 30న జరగబోయే 5వ ఎడిషన్‌ను కూడా వైభవంగా చేయబోతున్నాం' అని అన్నారు. 'వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను గుర్తించి వారికి ది గామా ఎక్సలెన్స్ అవార్డ్స్ ఇచ్చి సత్కరించనున్నాం. వినూత్న రీతిలో జరగబోయే ఈ అవార్డ్స్ కార్యక్రమంలో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసే అద్భుతమైన డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లు, అందర్నీ అలరించే వినోద కార్యక్రమాలు, అద్భుతమైన షోలు

## 70వ వార్షికోత్సవ సందర్భంగా

# మెగా రక్తదాన శిబిరం





మంథని( ప్రశ్న న్యూస్) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఏసిబి) మంథని బ్రాంచ్ వారి 70వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. మెగా రక్తదాన శిబిరాన్ని ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ వారి సహకారంతో నిర్వహించడం జరిగిందని, ఈ శిబిరానికి విశేషమైన స్పందన వచ్చిందని చీఫ్ మేనేజర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ శిబిరాన్ని రీజినల్ మేనేజర్ రవీందర్ కుమార్, మేనేజర్ హెచ్ ఆర్ విజయ రావు ముఖ్య అతిథులుగా విచ్చేసి ప్రారంభించారు. రక్తదాన శిబిరం చేసిన వారిని కొనియాడారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్నవారికి సహాయం చేసినట్లు అవుతుందని వారు తెలిపారు. రక్తదాన శిబిరానికి సహకరించిన ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ వారికి, ముందుకొచ్చిన రక్తదాతలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మెదక్ జిల్లాలో ఉత్సాహంగా రైతు విజయోత్సవ సంబరం

- మెదక్ జిల్లాలో ఉత్సాహభరిత వాతావరణంలో అట్టహాసంగా రైతు విజయోత్సవ కార్యక్రమం.
- జిల్లాలో 2,55,637 మంది రైతుల ఖాతాల్లో రూ.214.13 కోట్లు జమ
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) జిల్లా వ్యాప్తంగా రైతు వేదికల వద్దకు అన్నదాతలు స్వచ్ఛందంగా తరలివచ్చి రైతు భరోసా నిధులు తొమ్మిది రోజుల వ్యవధిలోనే పూర్తి స్థాయిలో బ్యాంకు ఖాతాలలో ప్రభుత్వం జమ చేయడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం చేశారని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.కొల్చారం మండలం రైతు వేదిక నుండి ఆదర్శ రైతులతో కలిసి పాల్గొన్న కలెక్టర్ రాహుల్ రాజ్ , జిల్లా వ్యవసాయ అధికారి వినయ్ తదితరులు. పాల్గొన్నారు.కొల్చారం మండలం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ముఖాముఖీ కార్యక్రమంలో రైతులు ఆసక్తిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు భరోసా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం - 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు విడుదల చేసిందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి పని చేస్తోంది. ఈ దిశగా ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయాలు తీసుకుంటుందని ఆకలి తీర్చే అన్నదాతలకు, అర్థికంగా వెసులుబాటు కల్పించేందుకు రైతులకు బలాన్ని ఇచ్చే విధంగా 'రైతుకు భరోసా' కార్యక్రమాన్ని చేపట్టిందని చెప్పారు.ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గత 9 రోజుల్లో రూ. 9 వేల కోట్లు నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. అని అన్నారు.ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, రైతుకు ఉన్నత గౌరవాన్ని కలిగించడమే లక్ష్యంగా చేపట్టిన చర్యగా పేర్కొనవచ్చు. ఇది ప్రభుత్వ బాధ్యతతో పాటు ప్రజల పట్ల నిబద్ధతకు నిదర్శనంగా పేర్కొన్నారుఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ "ఆకలి తీరే అన్నదాతకు అర్థిక దిక్కుగా నిలవాలన్నదే మా ప్రభుత్వ ధ్యేయం. రైతుల హక్కులను కాపాడటమే కాదు, వారికి అవసరమైన సహాయం ఇవ్వడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రైతు వేదిక నుండి ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

## నేషనల్ స్కాలర్షిప్ కు

# గుడ్ల కీర్తన ప్రియ ఎంపిక.

**విద్యార్థి నీ తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు**

**ప్రభుత్వ బాలికల పాఠశాలను నుంచి ఎంపిక కావడం .**

**ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు.**



మంథని ( ప్రశ్న న్యూస్) నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ ఎన్. ఎమ్మ్. ఎ మ్మ్. ఎస్. టెస్టుకు బాలికల ఉన్నత పాఠశాల మంథని లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని గుడ్ల కీర్తనప్రియ ఎంపిక కావడం జరిగింది గత నవంబర్లో దేశవ్యాప్తంగా జరిగిన ఈ పరీక్షా ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి వీటిలో మంథని మండలంలో ఒకే విద్యార్థి ఎంపిక కావడం విశేషం. కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభగల పేద విద్యార్థులకు అందించే ఈ స్కాలర్షిప్ ద్వారా ప్రతి సంవత్సరం 12 వేల రూపాయలు నాలుగు సంవత్సరాల పాటు అందుతాయి భవిష్యత్తు చదువు దృష్ట్యా కేంద్ర ప్రభుత్వం ఈ స్కాలర్షిప్ ను ప్రవేశపెట్టింది. ఈ స్కాలర్షిప్ పరీక్షలో ప్రతిభ కనబరిచిన కీర్తనా ప్రియను ఆమె తల్లిదండ్రులను , విద్యార్థి ని ఎంపికకు కృషిచేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత ఆధ్వర్యంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు

## వ్యవసాయ మార్కెట్ కమిటీ సాధారణ సమావేశం



బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం ఆధ్వర్యంలో మంగళవారం సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో అవలంబించాల్సిన ఆధునిక పద్ధతులు, మెళకువలు, రైతులకు ఉపయుక్తమయ్యే శిక్షణా కార్యక్రమాలు,ఇతర అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ తరపున స్టడీ టూర్ నిర్వహించాల్సిన అవసరాన్ని కూడా ఈ సమావేశంలో ప్రతిపాదించారు. సమావేశానికి కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేశ్ యాదవ్ అధ్యక్షత వహించగా, వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి, డైరెక్టర్లు గుడి రాజశేఖర్ రెడ్డి, ఎండి బాబు, హరికృష్ణ, బాలగోని వెంకటేష్, అజయ్, మహేష్, ప్రదీప్, సతీష్, కార్యాలయ కార్యదర్శి రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ రెవెన్యూ డివిజనల్ అధికారికి పిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ రాజేందర్



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతున్న విషయం లిఖిత పూర్వకంగా సంబంధిత కౌడిపల్లి మండల అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం లేదని ఈ రోజు నర్సాపూర్ రెవెన్యూ డివిజనల్ అధికారి మహిపాల్ కి పిర్యాదు చేసినట్లు వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు.వివరాల్లోకి వెళితే కౌడిపల్లి గ్రామానికి చెందిన మోతీలాల్ గౌడ్ గతంలో సర్వే నంబర్ 447లో వాళ్ల నాన్న పేరు దుర్గాగౌడ్ పేరు మీద 1986వసంవత్సరంలో సర్వే నంబర్ 447/1 లో 1:20 గుంటలు, 1991 వ సంవత్సరంలో మోతగౌడ్ %వా/శీ% దుర్గా గౌడ్ పేరు మీద 447/1లో 1:00 ఎకర, 2009 వ సంవత్సరంలో 447/1 లో 1:00 ఎకర అసైన్డ్ పట్టా భూమి నిబంధనలకు విరుద్ధంగా నమోదు చేయించుకోవడం జరిగిందని గ్రామ మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు.వెల్మకన్న గ్రామ శివారులో ఉన్న 447 సర్వే నంబర్ లో ఒకే కుటుంబానికి ఒకే సర్వే నంబర్ లో మూడు సార్లు పంచనామా లేకుండా నిబంధనలకు విరుద్ధంగా ఎలా ఇస్తారని ప్రశ్నించారు.భూమి లేని నిరుపేదలకు కాస్తులో ఉన్న అసైన్డ్ భూమికి పంచనామా చేసి ప్రభుత్వ అసైన్డ్ పట్టా ఇవ్వాలనే నిబంధనలు ఉన్నాకూడా 2009 వరకు 20గుంటల భూమి కూడా కాస్తులో లేకున్నా కూడా రాజాకీయ నాయకుల అండదండలతో, రెవెన్యూ సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వ భూమిలో ఉన్న చెట్లను, రాళ్ళతో గుట్టలతో కూడిన ప్రభుత్వ భూమికి అసైన్ మెంట్ పట్టాను ఇవ్వడం ఎంత వరకు సమంజసం అని వెల్మకన్న మాజీ సర్పంచ్ రాజేందర్ అన్నారు రెవెన్యూ డివిజనల్ అధికారి స్పందించి చర్యలు తీసుకుని వెల్మకన్న గ్రామ శివారు ప్రభుత్వ భూమిని కాపాడాలని ఈ సందర్భంగా రాజేందర్ డిమాండ్ చేశారుసానుకూలంగా స్పందించిన రెవెన్యూ డివిజనల్ అధికారి మహిపాల్ తప్పకుండా స్థలానికి వెళ్లి ఎంక్వైరీ చేసి తగు చర్య తీసుకుంటానని నిజంగా నిబంధనలకు విరుద్ధంగా అసైన్డ్ భూమి పట్టా పొందినట్లైతే అసైన్డ్ భూమి పట్టా ను రద్దు చేసేవిధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు రాజేందర్ అన్నారుఈ కార్యక్రమంలో వెల్మకన్న గ్రామ మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, రైతు సంఘం నాయకుడు చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ళ లబ్ధిదారులకు ప్రత్యేక రాయితీ ధరలపై ఇసుక

- అధిక ధరలకు ఇసుకను విక్రయిస్తే చర్యలు తప్పవు
- బోయినిపల్లి మండల అభివృద్ధి అధికారి: భీమా జయశీల




**బోయినిపల్లి,(ప్రశ్న న్యూస్)** బోయినిపల్లి మండలంలోని అతి నిరుపేద,పక్కా గృహాలు లేని లబ్దిదారులకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ గృహ నిర్మాణ కార్యక్రమంలో భాగంగా, అవసరమైన ఇసుకను తక్కువ ధరకు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మండల అభివృద్ధి అధికారి భీమా జయశీల తెలిపారు. మానువాడ గ్రామంలో ఇసుక వాహనదారులతో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం, కింది విధంగా ఇసుక ధరలు నిర్ణయించబడ్డాయి:

- మల్కాపూర్, అనంతపల్లి, కోరెం,దుంద్రపల్లి గ్రామాలకు

ఒక్క ట్రిప్ (6 క్యూబిక్ మీటర్లు) ధర: ?3 వేలు మాత్రమే.

- వెంకట్రావుపల్లి,కొత్తపేట, మల్లాపూర్,మానువాడ గ్రామాలకు:
- రోజువారీ మార్కెట్ ధరల మేరకు ఇసుక అందించబడుతుంది.
- ఇతర 15 గ్రామ పంచాయితీలకు:

ఒక్క ట్రిప్ (6 క్యూబిక్ మీటర్లు) ధర: ?2 వేలు మాత్రమే.

ప్రత్యేక గమనిక

ఒకటిగా నిర్ణయించిన ఈ ధరలను అతిక్రమించి ఇసుకను ఎక్కువ ధరలకు విక్రయించిన ట్రాక్టర్ యాజమానులపై తగిన శిక్షాత్మక చర్యలు తీసుకునేందుకు సంబంధిత అధికారులకు నివేదించబడుతుందని ఎంపీడీఓ జయశీల హెచ్చరించారు.

## ఉద్యమకారుల హామీలు అమలు చేయాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత

- రాష్ట్ర కన్వీనర్ : యెల్ల పోశెట్టి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ ఉద్యమ కళాకారుల రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా కు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ వినతి సమర్పించినట్లు యెల్ల పోశెట్టి తెలిపారు.ఈ సందర్భంగా యెల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులకు గతంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. ముఖ్యంగా గుర్తింపు కార్డులు, ఇండ్ల పథకాల్లో రిజర్వేషన్, తెలంగాణ సాంస్కృతిక సారథిలో ఉద్యోగాలు, బస్సు పాస్ సౌకర్యం, సంక్షేమ బోర్డు ఏర్పాటు, గౌరవ వేతనం, గౌరవ సత్కారం, ప్రమాద భీమా,జానపద అకాడమీ ఏర్పాటుకు సంబంధించిన అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కో-ఆర్డినేటర్ బొడ్డు రాములు,జిల్లా అధ్యక్షులు బోజ్జ కనకయ్య, జిల్లా కో-ఆర్డినేటర్ వెంగళ శ్రీనివాస్, కళాకారులు మానువాడ లక్ష్మీనారాయణ, సొరపుల లక్ష్మీరాజం, కంకణాల అంజయ్య, పుల్కం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాస శివరాత్రి సందర్భంగా రాజన్న సన్నిధిలో ప్రత్యేక పూజలు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) మాస శివరాత్రి సందర్భంగా వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామివారి ఆలయంలో మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం,పరివార దేవతార్చనలు పూజలు మంగళవారం ఉదయం అర్చక స్వాములు,వేద పండితులు శాస్త్రోక్తంగా గావించారు.సాయంత్రం ఆలయంలోని అద్దాల మండపంలో మహా లింగార్చన పూజా కార్యక్రమాన్ని వేద పండితులు, అర్చక స్వాములు నిర్వహించారు.జ్యోతులను లింగాకారంలో వెలిగించి విశేష పూజలు నిర్వహించారు.

## ఘనంగా టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుని కూతురు రిసెప్షన్

- నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖులు



వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు లాయక్ పాషా చిన్నకుమార్తె వివాహం అంగరంగ వైభవంగా జరిగింది. కరీంనగర్‌కు చెందిన సీనియర్ న్యాయవాది కీర్తిశేషులు గులాం రబ్బానీ కుమారుడు అఫ్రోజ్ యస్దానీతో లాయక్ పాషా కుమార్తె వివాహ బంధంతో ఒక్కటయ్యారు. పెళ్లి అనంతరం ఏర్పాటు చేసిన రిసెప్షన్ (వలీమా) వేడుకలు మంగళవారం కరీంనగర్ పట్టణంలోని ఐబీఏ గార్డెన్స్‌లో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు సుంకె రవిశంకర్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మహేష్ రావు, ప్రముఖ న్యాయవాదులు, జర్నలిస్టులు, వైద్యులు, పోలీసు అధికారులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, బంధువులు, స్నేహితులు భారీ సంఖ్యలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.పెళ్లికుమారుడు అఫ్రోజ్ యస్దానీ కుటుంబ సభ్యులు, స్నేహితులు పెద్దఎత్తున హాజరై రిసెప్షన్ వేడుకలను మరింత ప్రత్యేకంగా మార్చారు. నూతన దంపతులకు అందరూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

- మత్తు పదార్థాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి
- వేములవాడ ఏ.ఎస్పీ : శేషాద్రిని రెడ్డి
- "స్మోకింగ్ వద్దు-మద్యపానం వద్దు -మాదకద్రవ్యాలు వద్దు" నినాదంతో అవగాహన




వేములవాడ,(ప్రశ్న న్యూస్) "నషా ముక్త్ భారత్ అభియాన్"లో భాగంగా, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్ర ఆంటీ నార్కోటిక్స్ బ్యూరో చేపట్టిన డ్రగ్ అవేర్‌నెస్ వారోత్సవాలకు మంగళవారం వేములవాడ పట్టణం వేదికైంది. ఈ సందర్భంగా మహాత్మా జ్యోతిబాపులే బాలుర గురుకులం,మైనార్టీ బాలుర గురుకులాల్లో జరిగిన అవగాహన




కార్యక్రమానికి వేములవాడ సబ్ డివిజన్ ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి, జిల్లా బాలల సంక్షేమ శాఖ అధికారులు హాజరై, మొక్కలు నాటారు.

**- ఏ.ఎస్పీ శేషాద్రిని రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ**

యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, స్మోకింగ్ వద్దు - మద్యపానం వద్దు - మాదకద్రవ్యాలు వద్దు అనే జీవన సిద్ధాంతాన్ని అనుసరించాలని పిలుపునిచ్చారు.

**- "విద్యార్థుల కదలికలపై నిఘా అవసరం"**

అధ్యాపకులు విద్యార్థుల ప్రవర్తనపై నిత్యం గమనించాలని,పాఠశాల ప్రాంగణంలో అనుమానాస్పద ఘటనలుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగం సమాజ భవిష్యత్తును నాశనం చేస్తుందని, అటువంటి చర్యలపై సమాజం గట్టిగా స్పందించాలంటూ శేషాద్రిని రెడ్డి విజ్ఞప్తి చేశారు.

**- ప్రజల్లో చైతన్యం పెంచాలి**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై బోధన చేశారు. డ్రగ్స్ వలన వ్యక్తిగత ఆరోగ్యం మాత్రమే కాక, కుటుంబం, సమాజం కూడా తీవ్రంగా ప్రభావితమవుతుందని హెచ్చరించారు.

# ఉప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్

# అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోరా.?

**అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

**రామంతపూర్ డివిజన్లో అక్రమ నిర్మాణాలు టౌన్ ప్లానింగ్ అధికారులకు కనపడవా.?**

**రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు**

హైదరాబాద్ ( ప్రశ్న న్యూస్) ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు కు ఉప్పల్ సర్కిల్లో జరిగే అక్రమ నిర్మాణాలు కనపడుటలేవా.? అక్రమ నిర్మాణాలపై టౌన్ ప్లానింగ్ అధికారులకు డిప్యూటీ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకుంటామని చెప్పి చర్యలు తీసుకోకుండా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ నిర్మాణదారులకు రాజకీయ నాయకులకు వత్తాసు పలుకుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఉప్పల్ సర్కిల్ అధికారులు, రామంతపూర్ డివిజన్ శ్రీనగర్ కాలనీ ఆంజనేయస్వామి గుడి ప్రక్కన నిర్మిస్తున్న ఎస్వీ గ్రామర్ స్కూల్ ప్రక్కన నిర్మిస్తున్న నిర్మాణానికి అనుమతులు ఉన్నాయా లేవా.? స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులకు నిర్మాణం జరుగుతుందని ఫిర్యాదు చేసిన ఆ నిర్మాణం వైపు కన్నెత్తి కూడా చూడలేదని నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు అక్కడ అనుమతులకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణాము చేపడుతున్నారని స్థానికులు ఫిర్యాదు చేసిన అధికారులు ఆ నిర్మాణం పై కన్నెత్తి కూడా చూడలేదంటే ఆ నిర్మాణదారుడు టౌన్ ప్లానింగ్ అధికారులకు ముడుపులు చెల్లించారా.? దినపత్రికల్లో ఉప్పల్ సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయని ప్రచురించిన టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడం వెనకాల ఆంతర్యం ఏమిటి.? ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది అధికారుల పై ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి. వివరణ కోసం డిప్యూటీ కమిషనర్ కు ఫోన్ చేస్తే ఎత్తడం లేదని బాధ్యతగల అధికారి ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఫోన్ లేపకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నారని ఇది కచ్చితంగా బాధ్యతారహిత్యమని డిప్యూటీ కమిషనర్ విధి నిర్వహణ పూర్తిగా విఫలం చెందడం వలెనే అనేక అవినీతి అక్రమాలు



జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# స్థానిక ఎన్నికల ముందు రైతు భరోసా డ్రామా

## - హరీశ్‌రావు ఆగ్రహం



**హైదరాబాద్:** స్థానిక సంస్థల ఎన్నికల ముందు రైతు భరోసా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందన్నారు మాజీ మంత్రి హరీశ్ రావు. 19 నెలల కాలంలో రైతన్నను అరిగోస పెట్టినందుకు ప్రభుత్వం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి, 12వేలకు పరిమితం చేయడం మోసమే అని మండిపడ్డారు. గత వానకాలం రైతు భరోసా ఎగ్గొట్టి, యాసంగిలో ఎగ్గొట్టి, ఓట్ల కోసం ఇప్పుడు విజయోత్సవాల పేరుతో సంబరాలు చేయడం రైతులను మోసం చేయడమే అని మండిపడ్డారు. రైతులకు ఏం చేశావని సంబరాలు చేస్తున్నావ్ రేవంత్ రెడ్డి..? రెండు సీజన్ల రైతు భరోసా ఎగ్గొట్టినందుకా? కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వనందుకా? రైతు కూలీలందరికి ఆత్మీయ భరోసా అని ఇవ్వకుండా మోసం చేసినందుకా? రుణమాఫీ చారాణా చేసి బారాణ మందిని మోసం చేసినందుకా? అన్ని పంటలకు బోనస్ అని, సన్నాలకే పరిమితం చేసినందుకా? 1200 కోట్ల బోనస్ డబ్బులు చెల్లించినందుకా? ప్రీమియం చెల్లించక రైతు బీమా అమలు ప్రశ్నార్థకం చేస్తున్నందుకా? అని హరీష్ రావు ప్రశ్నించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నలపై అక్రమ కేసులు బనాయించి అరెస్టులు చేసినందుకు, లగచర్ల, రాజోలి రైతుల చేతులకు బేడీలు వేసినందుకు సంబరాలు చేసుకుంటున్నావా అని మండిపడ్డారు. మీ దుర్మార్గ పాలనలో 511 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కేసీఆర్ నాట్లకు నాట్లకు మధ్య రైతు బంధు ఇస్తే, మీరు ఓట్లకు ఓట్లకు మధ్య రైతు భరోసా ఇచ్చి మభ్య పెట్టాలని చూస్తున్నారు. స్థానిక ఎన్నికల కోసం చేస్తున్న నీ జిమ్మిక్కులను రైతులు నమ్మరు. రైతులను కన్నీళ్లు పెట్టించినందుకు, ఉసురు తీసుకున్నందుకు విజయోత్సవాలు కాదు క్షమాపణలు చెప్పండి. ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయండి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# పక్కదారి పడుతున్న 'ప్రజావాణి' లక్ష్యం

**- న్యాయబద్ధంగా చేసుకోవాల్సింది పోయి తమ స్వార్థ ప్రయోజనాలకోసం వాడుకుంటున్న కొందరు అక్రమార్కులు**

**- అధికారులు నిబద్ధతతో వ్యవహరించాలంటున్న ప్రజలు**

**- ప్రజావాణి ఫిర్యాదులను పక్కకు పడేస్తున్న అధికారులు**

**- ప్రజావాణి కార్యక్రమం అంటేనే విసుకు చెందుతున్న ప్రజలు**

**- అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల అవస్థలు అన్ని ఇన్ని కావు**

**- ప్రజావాణి ఓ కాలక్షేపం కార్యక్రమంగా మార్చేసిన డిప్యూటీ కమిషనర్లు**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రజావాణి అంటే ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే వాటిని నిబద్ధతతో పరిశీలించి, పారదర్శకంగా వ్యవహరించి, ఎలాంటి పక్షపాత వైఖరిని అవలంభించకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అధికారులు అందుకు భిన్నంగా శేరిలింగంపల్లి జోనల్ పరిధిలోని నాలుగు సర్కిళ్లలో ప్రజావాణి నడుస్తోందని తెలిసింది అయితే, ఇటీవల శేరిలింగంపల్లి డివిజన్‌పరిధిలోని నాలుగు సర్కిల్‌లలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమాన్ని కొందరు అక్రమార్కులు సద్వినియోగం చేసుకోకుండా దుర్వినియోగం చేసుకుంటున్నారని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ధనార్జనే ధ్యేయంగా మీడియా ప్రమేయంతో కొందరు అధికారులపై ఒత్తిడి తెచ్చి, అక్రమ నిర్మాణాలు, లే-అవుట్లు, అనుమతిలేని పనులకు అనుకూలంగా మార్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. పాలక వ్యవస్థపై నమ్మకంతో ప్రజలు విచారణ కోసం వచ్చే ఈ వేదికను కొందరు వ్యక్తిగత ప్రయోజనాల కోసం వాడుకోవడం మంచిది కాదని పలువురు విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రజా వ్యవస్థలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించాల్సిందిపోయి ఇలా చేయడం ఏంటని ఘాటుగా విమర్శిస్తున్నారు. అధికారులు లంచాలు ఇస్తే చాలు ఏదైనా చేస్తాం అన్నట్లుగా అవినీతి అక్రమాలకు భారీగా పాల్పడుతున్నారు ఉన్నత అధికారులు కూడా స్పందించకపోవడంతో కిందిస్థాయి అధికారుల సిబ్బంది వ్యవహారం అవినీతి లక్ష్యంగా నడుస్తోంది. అసలు సిసలైన ప్రజలు, ఫిర్యాదుదారులకు న్యాయం జరగడం లేదని తెలుస్తోంది. ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులను తీర్చకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఎందుకు ఈ ప్రజావాణి కార్యక్రమానికి వచ్చామా అని ప్రజలే విస్సుకు చెందే విధంగా అధికారుల తీరు మారిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రజావాణిలో ఎన్ని ఫిర్యాదులు ఇచ్చిన అధికారులు స్పందించడం లేదు సాక్షాత్ జిహెచ్ఎంసి ప్రార్థన కార్యాలయంలో జిహెచ్ఎంసి కమిషనర్ మేయర్ డిప్యూటీ మేయర్ కు ఇచ్చిన ఫిర్యాదులనే పరిష్కరించలేని జిహెచ్ఎంసి వ్యవస్థ ఇక జోనల్, డిసి ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను పరిష్కరిస్తారా వాళ్ల విజ్ఞతకే తెలియాలి. ఈ విషయమై శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్పందించి చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాల్సిందే.



# టీచర్ కాదు.. కీచకుడు

షిమ్లా ప్రశ్నన్యూస్: టీచరే కీచకుడయ్యాడు. విద్యాబుద్ధులు నేర్పించాల్సినవాడే దారి తప్పాడు. విద్యార్థినులతో మిస్ బిహేవ్ చేసి.. లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. హిమాచల్ ప్రదేశ్ లో ఈ దారుణం జరిగింది. ఆ స్టూడెంట్స్.. స్కూల్ ప్రిన్సిపల్ కు కంప్లైంట్ ఇవ్వడంతో ఇది వెలుగులోకి వచ్చింది. ఇంతకీ ఏం జరిగిందంటే.. సిర్మౌర్ జిల్లాలోని గవర్నమెంట్ హై స్కూల్ లో శిక్ష సంవాద్ అనే ప్రోగ్రాం నిర్వహించారు. ఇందులో 8 నుంచి 10వ తరగతి స్టూడెంట్స్ పాల్గొన్నారు. వారిలో 24 మంది తమపై జరిగిన వేధింపులను ప్రిన్సిపల్ కు చెప్పారు. మ్యాథ్స్ టీచర్ తమతో మిస్ బిహేవ్ చేశాడని.. అసభ్యకరంగా తాకాడని.. ఫిర్యాదు చేశారు. దీనిపై రిటన్ కంప్లైంట్ ఇచ్చారు. ఈ ఫిర్యాదు.. లైంగిక వేధింపుల నిరోధక కమిటీకి అందింది. దీంతో, అధికారులు విచారణ జరిపి ఆ ఉపాధ్యాయుడిని అరెస్ట్ చేశారు. ఆరోపణలు నిజమని తేలితే అతడిపై స్ట్రాంగ్ యాక్షన్ తీసుకుంటామని చెప్పారు.



# విరివిగా కనిపిస్తున్న ఆరుద్ర పురుగులు

## - ఆరుద్ర పురుగు కనిపిస్తే ఆనందం వ్యక్తం చేసే రైతులు - ఆరుద్ర పురుగు పై" ప్రజా ప్రశ్న" ప్రత్యేక కథనం

**మేడ్చల్( ప్రశ్న న్యూస్ )** చూడగానే ముద్దోచ్చే రూపం.. ఎర్రని తివాచీ సున్నితత్వం.. ముట్టుకుంటే మాసిపోతాయేమోననిపించే అందం.. దానికి తోడు ఆపన్నహస్తాన్ని అందించడంలో వీటికి సాటేదీ లేదనడంలో అతిశయోక్తి లేదు. ఈ భూమి ఎన్నో కోట్ల జీవులకు ఆవాసం. మనుషులతో పాటు పశుపక్షాదులు, కీటకాలు, రకరకాల పురుగులు, బ్యాక్టీరియా ఈ నేలపై ఉంటాయి. అయితే కొన్ని రకాల పురుగులు కొన్ని ప్రత్యేక సీజన్లలో మాత్రమే కనిపిస్తూ ఉంటాయి. అలానే ఇప్పటి జనరేషన్ వాళ్లకు తెలియని పురుగులను ఇప్పుడు "ప్రశ్న న్యూస్ " పాఠకులకు పరిచయం చేయబోతుంది. అవేంటబ్బా అని ఆలోచిస్తున్నారా.? అవేనండీ.. మన రైతునేస్తాలైన ఆరుద్ర పురుగులు.. వానలు ప్రారంభం కావడంతో ఈ పురుగులు దర్శనమిస్తున్నాయి. దీంతో రైతుల ముఖాల్లో ఆనందం వ్యక్తమవుతున్నది. కాలం కలిసొచ్చినట్లేనని, పంటలు బాగా పండుతాయని సంబురపడిపోతున్నారు. కీటక జాతికి చెందిన ఆరుద్ర పురుగులను 'మినుగులు', 'ఆరుద్ర పువ్వులు' అని పిలుస్తారు. ఈ ఆరుద్ర పురుగు యొక్క శాస్త్రీయ నామం ట్రోంబిడియం. ఏడాదికి ఒక్కసారి మాత్రమే కనిపించే ఈ ఆరుద్ర పురుగు పేరు మీద తెలుగులో సామెతలు కూడా ఉన్నాయి. ఎప్పుడో ఒక సారి కనిపించే వ్యక్తులను, అరుదుగా వచ్చే అతిథిని ఆరుద్ర పురుగుతో పోల్చుతుంటారు. పూర్వ కాలంలో ఈ ఆరుద్ర పురుగులు ఎక్కువగా కనిపించేవి. క్రిమి సంహారక మందుల వాడకం వల్ల, పంట పొలాల్లో రసాయన ఎరువుల వినియోగం ఇటీవలి కాలంలో ఎక్కువైపోయింది. దీంతో పాటు పెరుగుతున్న కాలుష్యం నేపథ్యంలో ఆరుద్ర పురుగుల ఉనికి ప్రశ్నార్థకమైంది. గ్రామీణ ప్రాంతంలో బాల్యంలో ఆరుద్ర పురుగులను ఎక్కువగా చూసిన వారు, వారి బాల్యాన్ని గుర్తు చేసుకుంటారు. ఎప్పుడూ భూమి లోపల నివాసం ఉండే ఈ ప్రత్యేకమైన పురుగులు, వర్షకాలం తొలకరి జల్లులు కురిసినప్పుడు మాత్రమే బయటకు వచ్చి కనువిందు చేస్తాయి. ఇవి ఎంతో ప్రత్యేకం. ఎరుపు రంగులో కనిపించే ఈ పురుగులు వేలి గోరంత పరిమాణంలో ఉంటాయి. కొన్ని ప్రాంతాల్లో వీటిని కుంకుమ పురుగులు అని కూడా అంటారు. కీటకాలను చూస్తేనే ఆమడదూరం పారిపోయేవారు సైతం వీటిని పట్టుకోకమానరు. తొలకరి వర్షాల అనంతరం 15 రోజులకు వచ్చే కార్తె ఆరుద్ర కార్తె.. కానీ ఈ కార్తె రాకముందే ఆరుద్ర పురుగులు రైతులను మురిపింపజేస్తున్నాయి. వీటికి, రైతులకు అవినాభావ సంబంధం ఉంది. మినుగులు విరివిగా కనిపిస్తే ఆ ఏడాదంతా సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండుతాయన్న నమ్మకం అన్నదాతల్లో ఉన్నది. అందుకే నాటి నుంచి నేటి వరకు ఆరుద్ర పువ్వుల ఆగమనాన్ని రైతులు శు భపరిణామంగా భావిస్తారు.

### రైతుకు మేలు చేసే ఆరుద్ర...

అందానికే కాదు.. ఆపన్న హస్తాన్ని అందించడంలో తనకు సాటి మరెవరూ లేరని ఆరుద్ర మురిసిపోతుంది. తొలకరి దుక్కుల్లో పంటనాశన కీటకాలను ఈ మినుగులు నాశనం చేస్తాయి. పంటను నాశనం చేసే కీటకాలతో పాటు వాటి గుడ్లను సైతం ఇవి తినేయడంతో మొక్కలు బలంగా ఎదిగి పంట దిగుబడి ఎక్కువగా వస్తుంది. అన్నదాతకు తెలియకుండానే ఆయన కష్టాలను పాలుపంచుకుంటూ పంటను కాపాడుతుంది.

### మందుల తయారీలోనూ...

ఆరుద్ర పువ్వులను ఆయుర్వేదిక్ మందుల తయారీలోనూ ఉపయోగిస్తారు. పురుగుల ద్వారా తీసే నూనెను హెర్బల్ మెడిసిన్, వివిధ ఔషధాల్లోనూ వినియోగిస్తారు. పాన్ మసాలా తయారీలోనూ ఈ నూనెను వాడతారు.

### కనుమరుగవుతున్న ఆరుద్ర...

మనిషి స్వార్థం కోసం విచ్చలవిడిగా ఎరువులు, రసాయనాలను వాడుతూ పుడమి తల్లిని కాలుష్యం చేస్తున్నారు. దీంతో రైతులకు ఎంతో మేలు చేసే కీటక జాతి అంతరించి పోతున్నది. అందులో ఒకటి ఆరుద్ర పురుగు. కొన్ని ప్రాంతాల్లో ఈ పురుగులకు ఎక్కువ డిమాండ్ ఉండడంతో వాటిని సేకరించి విక్రయించిన ఘటనలూ ఉన్నాయి. ఈ పురుగులను 2017, 18 సంవత్సరాల్లో ఇతర దేశాలకు స్మగ్లింగ్ చేశారన్న వార్తలొచ్చాయి. రైతులకు లాభసాటి పంటలను అందించడంలో తోడుండే ఆరుద్ర పురుగులను కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. ఆరుద్ర పురుగు వచ్చిందంటే ఏడాదంతా వర్షాలే ! వర్షాకాలం ఆరంభంలో, ఆరుద్ర కార్తె ప్రారంభంలో కనిపించే ఈ ఎర్రని పురుగు ఎంతో ప్రత్యేకమైనది. ఈ పురుగు కనిపించిందంటే చాలు ఆ ఏడాదంతా భారీ వర్షాలు కురుస్తాయని నమ్ముతారు రైతులు. కాలువలు, కుంటలు నీటితో నిండి, పంటలు సమృద్ధిగా పండుతాయని విశ్వసిస్తారు. ఎర్రగా కనిపించే ఈ కుంకుమ పువ్వుల రాకను ఎంతో శుభసూచికంగా భావిస్తారు. వర్షా కాలంలో వ్యవసాయం పనులు మొదలు పెట్టకముందుకే కనపడే పురుగు ఆరుద్ర పురుగు. ఎర్రటి వస్త్రాన్ని చుట్టుకున్నట్లుగా కనిపించే ఈ పురుగు ఎరుపు రంగులో బొద్దుగా, ఎంతో అందంగా కనిపిస్తుంది. ఈ పురుగు పంటలకు ఎలాంటి హానీ చేయదు. ఆరుద్ర కార్తె ప్రారంభంలో ఏడాది ఒక సారి మాత్రమే ఈ పురుగు కనిపిస్తుంది. ఎర్రగా, బొద్దుగా.. చూడటానికి ఎంతో అందంగా ఉండే



ఆరుద్ర పురుగును ఇంద్రగోప, చందమామ, లేడీ బర్డ్, కుంకుమ పురుగులు ఇలా రకరకాల పేర్లతో దీన్ని పిలుస్తూ ఉంటారు. మనం తాకితే ఈ పురుగులు కాసేపు అక్కడే ఆగిపోతాయి. అప్పట్లో పిల్లలు ఈ పురుగులతో ఆడుకునేవారు. ఇప్పుడు వాటి గురించి చెప్పేవారు కూడా కరువయ్యారు. ఆరుద్ర పురుగుల మనుగడను పరిరక్షించేందుకు రైతులు సైతం తమవంతుగా తోడ్పాటు అందించాలి. పంటలపై రసాయనాల స్థానంలో సహజమైన రీతిలో తెగుళ్లను నియంత్రించే పదార్థాలను ఉపయోగించాలి. పురుగుల ఆవాస నాశనాన్ని, పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలి. ఇలాంటి చర్యలు ద్వారా ఆరుద్ర పురుగులను ముప్పు బారి నుంచి కాపాడవచ్చు.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588